నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం
23 మార్చి
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# బాపట్ల తెదేపా ఎంపి అభ్యర్థిగా రిటైర్డ్ ఐపిఎస్ కృష్ణప్రసాద్

**సూర్యప్రతినిధి, ఒంగోలు**



తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శుక్రవారం విడుదల చేసిన మూడో జాబితాలో తెన్నేటి కృష్ణప్రసాద్‌ను టిడిపి బాపట్ల ఎంపి అభ్యర్థిగా ప్రకటించడంతో టిడిపిలో నూతనోత్సం నెలకొంది. బాపట్ల టిడిపి ఎంపి అభ్యర్థిగా పోటీలో ఉన్న తెన్నేటి కృష్ణప్రసాద్ 20 ఏళ్ల క్రితం ఉమ్మడి గుంటూరు జిల్లా ఎస్పీగా పని చేశారు. ఆయన డిజిపి హెూదాలో పదవీ విరమణ పొందారు. కృష్ణప్రసాద్ 1960లో హైదరాబాద్‌లోని నీలోఫర్ హాస్పిటల్‌లో టి.సుబ్బయ్య (ప్రిన్సిపల్ ఐటిఐ), టి.విజయలక్ష్మి (పాఠశాల ఉపాధ్యాయురాలు) దంపతులకు జన్మించారు. కృష్ణప్రసాద్ 1986 ఐపిఎస్ బ్యాచ్ అధికారిగా మార్చి 2020 వరకు వివిధ హోదాలు నిర్వర్తించి పదవీ విరమణలో దేశానికి 34 సంవత్సరాల విశిష్ట సేవలను పూర్తి చేశారు. కృష్ణప్రసాద్ తన కెరీర్‌లో ఉన్నతమైన సమగ్రత కలిగిన అత్యంత గౌరవనీయమైన అధికారి, అతని నీతి, సేవకు అంకితభావం, నిష్కళంకమైన ప్రతిష్టకు పేరుగాంచారు. ముఖ్యంగా సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం విధాన రూపకర్తగా పేదలకు సేవలు అందజేశారు. ఐఐఎం అహ్మదాబాద్ నుండి ఎంబిఏ, ఎన్ఐటి వరంగల్‌లో బిటెక్ పూర్తి చేశారు. లా డిగ్రీని పొందారు. ప్రస్తుతం కృష్ణప్రసాద్ సస్టైనబుల్ అర్బన్ మొబిలిటీపై పిహెచ్‌డి చేస్తున్నారు. పోలీసు అధికారిగా అతను సంజీవిని ఆపరేషన్, మూడు టెన్త్ ప్రోగ్రామ్‌లను రూపొందించారు. 450 మందికి పైగా నక్సలైట్లు లొంగిపోయినందున, అతను ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌కు వ్యతిరేకంగా సరెండర్ స్పెషలిస్ట్‌గా డిపార్ట్‌మెంట్‌లో పేరు పొందారు. విద్యావంతునిగా ఉన్నత ఉద్యోగ హెూదాలో ప్రజలకు సేవ చేసిన ఆయను చంద్రబాబునాయుడు రాజకీయాల ద్వారా సేవ చేయాలని ఎంపి అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది.

**నాడు సర్వీస్ ద్వారా ప్రజాసేవ.. నేడు రాజకీయ ప్రజాసేవ**

**విద్యావంతునికి పేరుపొందిన తెన్నేటి కృష్ణప్రసాద్**

**పోలీస్ శాఖలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు**

**కృష్ణప్రసాద్‌ను ఎంపిగా ప్రకటించడంతో బాపట్లలో సంబరాలు**

## చీరాల తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంఎం కొండయ్య

**తెదేపా మూడో జాబితాలో ప్రకటించిన అధినేత**

**నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా**

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి కొండయ్య**



చీరాల, మేజర్‌న్యూస్: నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని చీరాల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య ధీమా వ్యక్తం చేశారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఎంఎం కొండయ్య నియోజకవర్గ టిడిపి నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబుకు, నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. టిడిపి టిక్కెట్టు కోసం ఎవరైతే నియోజకవర్గంలో ప్రయత్నాలు చేసారో వారందరూ నాతో పాటు కలిసి పనిచేసి టిడిపి విజయంలో భాగస్వాములు కావాలని పేరుపేరున ప్రత్యేకంగా కోరుకుంటున్నా అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఒక అవకాశం ఇవ్వండి కచ్చితంగా అభివృద్ధి చేస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో గజవల్లి శ్రీనివాసరావు, కొమ్మనబోయిన రజని, సుబ్బలక్ష్మి, శ్రీనివాసతేజ, వంకా హరికృష్ణ, కౌతారపు జనార్ధన రావు నాయకులు పాల్గొన్నారు.





## మాగుంట సమక్షంలో 50 వైసిపి కుటుంబాలు పార్టీలో చేరిక

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని కేశవరాజుకుంటకు చెందిన వైసిపి నేతలు, కార్యకర్తలు తెలుగు దేశం పార్టీలోకి చేరారు. శుక్రవారం ఒంగోలులోని ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి కార్యాలయంలో వారికి పార్టీకి కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. వారితో పాటు సుమారు 50 కుటుంబాలు తెలుగు దేశం పార్టీలోకి చేరారు. టిడిపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని మాగుంట వారికి సూచించారు.

**మాగుంటను కలసిన బిజేపి నేతలు**

ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డిని భారతీయ జనతా పార్టీ నేతలు కలిశారు. శుక్రవారం నగరంలోని మాగుంట కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, యర్రగొండపాలెం ఇన్‌చార్జ్ నాగేశ్వరరాలు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు.

## వైసిపి దిగజారుడు రాజకీయాలు

**ఓటమి భయంతోనే దామచర్ల సత్యపై అసత్య ప్రచారం**

**విశాఖపట్నం డ్రగ్స్ కేసులో సత్యకు ప్రమేయం ఉన్నట్లు దుష్ప్రచారం**

**పార్టీకి రాజీనామా చేసినట్లు సోషల్ మీడియాలో లెటర్ ప్యాడ్ హల్‌చల్**

**సత్యపై తప్పుడు ప్రచారం మానుకోండి**

**కొండేపి ఎమ్మెల్యే డాక్టర్ డోల బాలవీరాంజనేయస్వామి**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : విశాఖపట్నంలో డ్రగ్స్ కేసులో నాపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు దామచర్ల సత్యపై వస్తున్న ప్రచారం అంతా అవాస్తమని కొండేపి ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి తెలియజేశారు. పార్టీ రాజకీయం చేస్తున్నట్లు సత్య లెటర్ ప్యాడ్ సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంపై శుక్రవారం పత్రికా ప్రకటనలో మండిపడ్డారు. ఇదంతా వైసిపి దుష్ప్రచారం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రకు ఇన్‌చార్జ్‌గా ఉన్న దామచర్ల సత్య అక్కడ వైసిపిని మట్టికరింపిచేలా చేస్తున్న క్రమంలో భయం పట్టుకున్న వైసిపి సోషల్ మీడియా అసత్య ప్రచారం మొదలు పెట్టారన్నారు. అందులో ఎలాంటి అవాస్తవం లేదని స్పష్టం చేశారు. నీతి, నిజాయితీ, విలువులతో కూడిన రాజకీయాలు చేయడం దామచర్ల కుటుంబానికి సొంతం అని తెలిపారు. వైసిపి దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని స్వామి హెచ్చరించారు.





## ఒంగోలును సుందరంగా తీర్చిదిద్దుతా

**ఐదేళ్ళ వైసిపి పాలనలో ఒంగోలు సర్వనాశనం**

**అన్నవరప్పాడులో 'జనం కోసం జనార్ధన్'కి విశేష స్పందన**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : తెలుగుదేశంతో అభివృద్ధి సాధ్యం, ఐదేళ్ళ వైసిపి పాలనలో ఒంగోలు సర్వనాశనం అయ్యిందని మాజీ శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ అన్నారు. 'జనం కోసం జనార్ధన్' కార్యక్ర కార్యక్రమాన్ని ఒంగోలు నగరంలోని 15వ డివిజన్ పరిధిలోని అన్నవరప్పాడులో నిర్వహించారు. దామచర్ల ఇంటింట పర్యటించారు. టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలు గురించి అవగాహన కల్పించారు. చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, క్లస్టర్ ఇంచార్జి బండారు మదన్, 15వ డివిజన్ పోగుల శివ ప్రసాద్, పొదిలి శ్రీనివాసరావు, పి. హఘయ్యరాజు, గడ్డం మహేష్, లక్కవరపు అరుణ, జి. మల్లిబాబు, జనసేన కార్పొరేటర్ మలగా రమేష్, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని భట్టిప్రోలు తహసీల్దారు ఐ మునిలక్ష్మి తెలిపారు.శుక్రవారంమధ్యాహ్నం గం1.30 లకు మండల కేంద్రమైన భట్టిప్రోలు రెవెన్యూ కార్యాలయం వద్ద నుండి,రైల్వే గేటు వరకు ఓటు హక్కు వినియోగం పై మరియు ఓటు హక్కు నమోదుకై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగినది.ఈ ర్యాలీలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తహసీల్దారు మునిలక్ష్మి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కు లేని వారు తమ పేర్లను ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలిపారు. సమాజంలోని ప్రతి పౌరుడు,మహిళలు ఓటు హక్కు కలిగి ఉండాలని ఆమె పేర్కొన్నారు. ఈ ర్యాలీలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఏపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ, డిప్యూటీ తహసిల్దారు శ్రీనివాస రావు,సీసీలు కే రజనీకుమారి,అకౌంట్స్ బి శిరీష,సర్వే యరు బాబురావు, యానిమేటర్లు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా కృష్ణ ప్రసాద్



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: బాపట్ల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా విశ్రాంత డిజిపి.టి కృష్ణ ప్రసాద్ ను నియమిస్తూ తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ఉత్తర్వులు వెలువరించినట్లు తెలియ వచ్చింది. 1986 ఐపీఎస్ బ్యాచ్ కి చెందిన ఈయన 2020 మార్చి వరకు వివిధ హొదాలలో 34 సంవత్సరాల పాటు భారతదేశానికి విశిష్ట సేవలు అందించారు.ఈయన ముఖ్యంగా సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కార్యక్రమాలు రూపొందించి,పేదలకు సేవ చేయటానికి కృషి చేశారు.ఈయన ఐ ఐ ఎం అహ్మదాబాద్ నుండి,ఎం బి ఏ మరియు ఎన్ ఐ టీ వరంగల్ నుండి బి టెక్ కలిగి ఉన్నారు. ఈయన లా డిగ్రీ కూడా పొంది యున్నారు.ప్రస్తుతం సస్టైనబుల్ అర్బన్ మొబిలిటీ పై పీ హెచ్ డి చేస్తున్నారు.

## అనారోగ్య బాధితునికి మోపిదేవి ఆర్థిక సాయం



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణం నాలుగో వార్డుకు చెందిన మాచర్ల కోటేశ్వరరావు ఇటీవల అనారోగ్యం పాలై ఇబ్బందులు పడటం గమనించిన స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ పెనుమూడి వెంకటేశ్వరరావు సచివాలయ కన్వీనర్ సత్యనారాయణ రాజ్యసభ సభ్యులు మోపిదేవి దృష్టికి తీసుకెళ్లగా స్పందించడం మోపిదేవి తక్షణ సాయం కింద 5000 రూపాయలను అందజేశారు.

## వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో వరల్డ్ వాటర్ డే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో రోటరీ క్లబ్ బాపట్ల వారి సహకారంతో డాక్టర్ డి డి స్మిత్ అధ్యక్షతన ప్రపంచ నీరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ప్రోగ్రాం లో రోటరీ క్లబ్ సెక్రటరీ ఉపేంద్ర గుప్తా, లక్ష్మి, పూర్వపు అసోసియేటెడ్ కమ్యూనిటీ సైన్స్ కాలేజ్ వారు అతిధులుగా పాల్గొని నీటి ఆవశ్యకతను గురించి చాలా విపులంగా వివరించారు. డాక్టర్ జి రవిబాబు, డాక్టర్ అశోక్ కుమార్, రతన్ రాజు ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు, కన్సోలేషన్ బహుమతులు అందించారు.

# ప్రజాస్వామ్యానికి ఓటే ఊపిరి: జిల్లా కలెక్టర్





బాపట్ల, మేజర్‌న్యూస్: ఓటర్లను ప్రలోభ పెట్టే మద్యం, నగదు వంటి బహుమతుల పంపిణీని అరికట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఎన్నికల సీజర్ మేనేజ్మెంట్ విధానంపై ఎన్నికల నోడల్ అధికారులతో తన చాంబర్లో సమావేశం నిర్వహించారు.నగదు, మద్యం, మాదకద్రవ్యాలను అరికట్టడానికి నోడల్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ఆదేశించారు. ముఖ్యంగా జిల్లా సరిహద్దులు, చెక్ పోస్ట్ ల వద్ద ముమ్మర తనిఖీలు చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వేలెన్స్ టీముల తనిఖీలు పెరగాలన్నారు. ముందస్తు అనుమతులు లేకుండా రాజకీయ పార్టీలు, లేదా అభ్యర్థులు ఇంటింటా ప్రచారాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం విక్రయాలలో 30% పెరిగితే సంబంధిత దుకాణాలు గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన నాటి నుండి అలాంటి దుకాణాలు గుర్తించామన్నారు. వాటిపై విచారణ చేయాలన్నారు. నిబంధనల మేరకు విక్రయాలు జరుగుతున్నాయా లేదా అనే అంశాలపై నిఘా ఉంచాలన్నారు. గడచిన ఆరు రోజుల్లో తొమ్మిది వేల లీటర్ల అక్రమ మద్యం నిల్వలను స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వాటి విలువ రూ.22.40 లక్షలు ఉన్నట్లు గుర్తించామన్నారు. మరోవైపు 450 కేజీల గంజాయి పట్టుకున్నామని కలెక్టర్ కు వివరించారు. ఎన్నికల సీజర్ మేనేజ్మెంట్ కమిటీ విధానం అనుబంధంగా పనిచేస్తున్న అధికారులు మరింత చురుగ్గా పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. అటవీశాఖ చెక్ పోస్టులు జిల్లాలో రెండు ఉండగా, వాటి వద్ద సంబంధితశాఖ అధికారుల పరిశీలన మరింత పెరగాలన్నారు. రైళ్లు, ఆర్టీసీ బస్సులలో తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. జిల్లాలోని 9 చెక్ పోస్టుల వద్ద నియమించిన ప్రత్యేక బృందాలు తనిఖీలు చేయాలన్నారు. అనుబంధశాఖల నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే సీజర్ మేనేజ్మెంట్ విధానం అమలులో సత్ఫలితాలు ఉంటాయన్నారు. రాజకీయ పార్టీల ప్రచారాలు, సమావేశాలు, సభలు, ర్యాలీలపై వీడియో చిత్రీకరణ పక్కాగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.ఎన్నికల ప్రచారాలలో మద్యం, నగదు పూర్తి స్థాయిలో అరికట్టేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. ఇప్పటికే జిల్లా సరిహద్దులు, చెక్ పోస్టుల వద్ద ప్రత్యేక బృందాలతో తనిఖీలు ముమ్మరం చేశామన్నారు. పోలీస్ బలగాల పనితీరు, ఇప్పటికే సీజ్ చేసిన అంశాలపై కలెక్టర్ కు నివేదిక సమర్పించారు. ఆయా కమిటీల పని తీరును వివరించారు. జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, సీజర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి సైదానాయక్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, 17 శాఖల నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఎన్నికలకు 18 నామినేషన్లు



రేపల్లె, మేజర్‌న్యూస్: బార్ అసోసియేషన్ ఎన్నికల కు మొత్తం18 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలను సమర్పించారని ఎన్నికల అధికారి ప్రముఖ న్యాయవాది గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అధ్యక్ష పదవికి మేకా పూర్ణ చంద్ర రావు,కేసన వెంకట గోపాల రావు,కొండపల్లి శ్రీనివాసరావు లు నామినేషన్ దాఖలు చేసారని తెలిపారు.జనరల్ సెక్రటరీ గా కొండపల్లిశ్రీనివాసరావు,జి.వి.గిరిధర్,టి.ఎస్.దీనారాజ్,జాయింట్ సెక్రటరీ గా కె.జి.ఎల్.శ్రీనివాసరావు, ఓ.రాంబాబు, లైబ్రరీ సెక్రటరీ గా ఎస్.వి.ఎస్.వర్మ,కె.సంజయ్,లు నామినేషన్ దాఖలు చేసారని ఈ పదవులకు మాత్రమే ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.కొన్ని పదవులకు ఒక్క నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన వారిని ఏకగ్రీవంగా ఎన్నుకయారని తెలిపారు. వారిలో ఉపాధ్యక్షులుగా పి.భూషణం, ట్రెజరర్ గా వై రాజేష్, క్రీడలు సాంస్కృతి కార్యక్రమాల సెక్రటరీగా పి నాగాంజనేయులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జి కుమార్,, వై ధర్మతేజ, ఏ. సూరిబాబు, జి. రామారావు, నల్లూరి వెంకటేశ్వరరావు, లు ఏకగ్రీవ ఎన్నికయ్యారని ఆయన తెలిపారు రాజకీయాలకు అతీతంగా ప్రతి న్యాయవాది తమ ఓటు హక్కును వినియోగించుకుని న్యాయవాదుల సంక్షేమ సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ప్రశాంత్ తెలిపారు

## ఎన్నికల నియమావళి పై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసిన కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశారు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా. పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడానికి కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు ప్రజలకు అందుబాటులో ఉంచారు. ప్రజలు ఎప్పుడైనా ఈ ఫోన్ నెంబర్ల ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. జిల్లాస్థాయి గ్రీవెన్స్ కమిటీ కంట్రోల్ రూమ్ ఆడిట్ ఆఫీస్ లో ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. గ్రీవెన్స్ కమిటీ కంట్రోల్ రూమ్ 08643 297801 నిరంతరం అందుబాటులో ఉంటుందన్నారు. 1950 ఓటర్ హెల్ప్ లైన్ కలెక్టరేట్ లోని రూమ్ నెంబర్ 36 లో ఏర్పాటు చేశామని, 08643 297802 ఫోన్ నెంబర్ అందుబాటులో ఉంటుందన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, సి-విజిల్ యాప్ అమలుపై కలెక్టరేట్ లోని రూమ్ నెంబర్ 36 లో 08643 297804 ఫోన్ నెంబర్ కు ఫిర్యాదులు చేయవచ్చన్నారు. కలెక్టరేట్ ఆవరణలోని డి ఆర్ సి హాల్లో మీడియా సెల్ మరియు సోషల్ మీడియా సెల్ ఏర్పాటు చేశామన్నారు. 24 గంటల పాటు పనిచేసేలా 08643 297808 ఫోన్ నెంబర్ సిద్ధంగా ఉంచామన్నారు. వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ కొరకు డి ఆర్ సి హాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 08643 297811 ఫోన్ నెంబర్ అందుబాటులో ఉంచామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, స్పష్టమైన వివరాలతో కంట్రోల్ రూమ్ కి సమాచారం అందించవచ్చని ఆయన తెలిపారు.

## వైసీపీ పార్టీ నుండి భారీగా టీడీపీ లోకి చేరిన రెడ్డి సామజిక వర్గం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం, వెదుళ్ళపల్లి, కొత్త పాలెం గ్రామం నుండి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన 50మంది బాపట్ల మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కావూరి శ్రీనివాస రెడ్డి, వెదుళ్ళపల్లి పార్టీ ప్రెసిడెంట్ కుంచాల సుబ్రహ్మణ్యం రెడ్డి ల ఆధ్వర్యంలో మేడిపోయిన సాంబిరెడ్డి, కోటా ప్రసాద్ రెడ్డి, కోట నాగిరెడ్డి,కోట సుబ్రహ్మణ్యం రెడ్డి,కోట వెంకన్న రెడ్డి, మెడిబోయిన జకరయ్య, మెడిబోయిన కోటి, కోట పెదబురకాల రెడ్డి, కోట రామిరెడ్డి, మంచాల నాగేశ్వర రెడ్డి, పిట్టు శ్రీనివాస రెడ్డి,కుంచాల నాగేశ్వర రెడ్డి, గెల్లి పెరిశెట్టి, కోట మోగేష్ రెడ్డి,గున్నే రామిరెడ్డి, కె అంజిరెడ్డి, మెడిబోయిన శ్రీకాంత్ రెడ్డి, మెడిబోయిన వీరా రెడ్డి, మెడిబోయిన కొండలు రెడ్డి, ఆసోది సుబ్రహ్మణ్యం, త్రిపురం చిన్న రెడ్డి,కోట.చిన రామిరెడ్డి, మెడిబోయిన బుడ్డా రెడ్డి, మెడిబోయిన నాగేశ్వరావు, కోట సుబ్బారెడ్డి, మెడిబోయిన నాగార్జున రెడ్డి, కుంచాల వీరాస్వామి రెడ్డి, మెడిబోయిన వెంకటేశ్వర రెడ్డి, మచ్చ శేషు రెడ్డి, కోట సుబ్రహ్మణ్యం రెడ్డి, మెడిబోయిన చెన్నకేశవ రెడ్డి, మెడిబోయిన శ్రీనివాస రెడ్డి, మెడిబోయిన వెంకటేశ్వర్లు రెడ్డి, కోట నాగరాజు రెడ్డి, శవనం ఏడుకొండలు రెడ్డి, కావూరి సాగర్ రెడ్డి, కోట మధుబాబు రెడ్డి, మెడిబోయిన శ్రీహరి రెడ్డి, కుంచాల నాగార్జున రెడ్డి, భోగిరెడ్డి నాగమయ్య రెడ్డి, మెడిబోయిన రెడమ్మ, కోట సుబ్బారెడ్డి, పాలపర్తి జీవన్ కుమార్, మెడిబోయిన సుబ్బారెడ్డి, కోట ముసల రెడ్డి, మెడిబోయిన వెంకన్న రెడ్డి తెలుగుదేశం పార్టీ లో చేరటం జరిగింది. బాపట్ల టీడీపీ కార్యాలయం నందు జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుడిపల్లి సాంబశివరావు, మండల పార్టీ అధ్యక్షులు ముక్కాముల సాంబశివరావు, వేదుళ్ళపల్లి బూత్ కన్వీనర్ షేక్ చాంద్ భాష, కావూరి సింగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు ఎన్నికల కోడ్ వర్తించదా?




బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పోలీస్ స్టేషన్ నందు సర్కిల్ ఇన్స్పెక్టర్ రూమ్ కి ఉన్న శిలాఫలకం ఎలక్షన్ కోడ్ వర్తించదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. జిల్లా ఎస్పీ అనేకసార్లు ఎన్నికల కమిషన్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని సిబ్బందిని అప్రమత్తం చేసిన అవగాహన పెంచిన జిల్లా కేంద్ర బాపట్ల పట్టణం పోలీస్ స్టేషన్ నందు శిలాఫలకాన్ని ముయ్యకపోవటం శోచనీయం.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార పక్షోత్సవం



రేపల్లె, మేజర్‌న్యూస్: అంగన్వాడి కేంద్రాలలో అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ శివ జ్యోతి అన్నారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని ఈస్ట్ మహమ్మదీయపాలెంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార పక్షోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ, ఆరోగ్య కేంద్రాల్లో అందిస్తున్న సౌకర్యాల ను ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని అన్నారు. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలున్న పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కే పద్మావతి, డి.శివ పార్వతి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు



దొనకొండ, మేజర్‌న్యూస్: ఎన్నికల కోడ్ అమలులో ఉందని పార్టీల నాయకులు, ప్రజలు ఎలాంటి ఘర్షణ లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని సిఐ సుబ్బారావు అన్నారు మండలంలోని దొన కొండ కొచ్చర్లకోట రుద్రసముద్రం భూమనపల్లి ఇళ్లచెరువు గ్రామాల్లో ప్రజ లకు ఎన్నికల నిబంధన గురించి శుక్రవారం అవగాహన కల్పించారు. పోలీస్‌స్టేషన్లో కేసులో ఉన్న వారిని పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్లుగా ఉంచ రాదని ఘర్షణలకు దిగితే వారిపై చట్టపరమైన కేసుల తోపాటు జైలుకు వెళ్లారని వారిని ప్రతి ఎన్నికల్లో బయట చేస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో ధనకొండ ఎస్సై అండ్ సంపత్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు

## ఎమ్మెల్యే స్వామిని కలిసిన నాయకులు



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: పట్టణంలోని మూలగుంటపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్న వెంకటేశ్వర కాలనీ వాసులు కొండేపి శాసనసభ్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే స్వామికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ రానున్న ఎలక్షన్లో పార్టీ గెలుపు కోసం తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా పార్లమెంట్ న్యాయ విభాగం అధ్యక్షులు శ్రీశైలం హిందూ మాల అన్నదాన సత్ర కమిటీ అధ్యక్షుడు పాలేటి కోటేశ్వరరావు, చొప్పర వంశి, సురేష్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏపి హక్కుల సాధనకై ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తా

### రాయపాటి జగదీష్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఏపీ హక్కుల సాధనకై, ప్రభుత్వాలను ప్రశ్నించేందుకు రానున్న ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ఏపీ విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు రాయపాటి జగదీష్ తెలిపారు. శుక్రవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ సమావేశం నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ నుంచి ప్రత్యేక హోదా విభజన చట్టం హామీల కోసం ఆంధ్రప్రదేశ్‌కి రావాల్సిన హక్కుల కోసం ఒంగోలు పార్లమెంటు నుంచి రాయపాటి జగదీష్ పోటీ చేస్తూ విద్యార్థి యువజన సంఘాలు సంపూర్ణ మద్దతు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయపాటి జగదీష్ మాట్లాడుతూ రాష్ట్రం కోసం, ప్రత్యేక హోదా, ఆంధ్రప్రదేశ్ రాజధాని విభజన హామీలు కోసం పోరాటం చేయటానికి టిడిపి, వైసిపి, జనసేన, బిజెపి పార్టీలు ఎవ్వరూ ముందుకు రావడం లేదన్నారు. అన్నీ రాజకీయ పార్టీలు ఏపికి తీరని అన్యాయం చేశారని దుయ్యబట్టారు. కాబట్టి ప్రత్యేక హోదా లక్ష్యంగా అంబేద్కర్ జాతీయ సహకార బ్యాంక్ ఏర్పాటు చేయాలని జాతీయ బ్యాంకులు సిబిల్ స్కోర్ పేరుతో యువత విద్యార్థిని ఉపాధి రంగాలలో ఇవ్వకుండా ఆటంకాలు కలిగిస్తున్నాయి. దాని మీద కూడా పార్లమెంట్లో పోరాటం చేయడానికి రాయపాటి జగదీష్ విద్యార్థి యువజన హక్కులు కాపాడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జున యూనివర్సిటీ జేఏసీ కన్వీనర్ నంబూరు శాస్త్రి, నంబూరు రాజేష్, కొమ్ము గణేష్, అరుణ్, ప్రకాశం జిల్లా విద్యార్థి సంఘ నాయకుడు శ్రీకృష్ణ, తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## 1వ వార్డులో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి కల్పనారెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు టౌన్ నగర పంచాయతీ పరిధిలోని 11వ వార్డులో జోరుగా గిద్ద లూరు ఇంచార్జ్, శాసన సభ్యులు కుందురు నాగార్జున రెడ్డి సతీమణి కల్పనా రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

# సమస్త ప్రాణ కోటికి సురక్షితమైన జలమే జీవనాధారం

**సీనియర్ వాటర్ అనలిస్ట్ వినుకొండ రాజారావు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: సమస్త ప్రాణ కోటికి సురక్షితమైన జలమే జీవనా ధారం అని సీనియర్ వాటర్ అనలిస్ట్ వినుకొండ రాజారావు అన్నారు. ప్రకృతి లో సమస్త జీవకోటి ప్రాణులు మనుగడ సాగించడానికి మనుషులకైనా, జలచరాలకైనా పశు పక్షాదులకు, ప్రాణకోటి జీవులకు సురక్షితమైన జలమే జీవనాధారం అని,మార్చి 22 వరల్డ్ వాటర్ డే సందర్భంగా ఐపిఎం రీజనల్ లేబరేటరీ గుంటూరు సీనియర్ వాటర్ లిస్ట్ వినుకొండ రాజారావు మాట్లాడారు. హానికరమైన సూక్ష్మ జీవులు, రసాయన పదార్థాలు, అధికముగా లవణాలు, సేంద్రియ పదార్థాలు లేకుండా, తగినంత ఆక్సిజన్ కలిగి తాగుటకు అనుకూలమైన నీరుని సురక్షితమైన జలం అంటారన్నారు. రీజనల్ లేబరేటరీ పరిధిలోని నాలుగు ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా,నెల్లూరు జిల్లాలకు ఐ.పి.యం రీజనల్ లేబరేటరీ గుంటూరులో అందుబాటులో ఉందని, ప్రజలకు అవసరమైనటువంటి నీటి పరీక్షలు ఈ నాలుగు జిల్లాల పరిధిలో రీజనల్ లేబరేటరీ గుంటూరులో చేస్తారని ప్రభుత్వం నియమనిబంధన ప్రకారం తగిన రుసుము చెల్లించి నీటి పరీక్షలు చేయించుకోవచ్చని ఈ అవకాశాన్ని ప్రజలు విరివిగా ఉపయోగించుకోవాలని



రీజనల్ లేబొరేటరీ సీనియర్ వాటర్ అనలిస్ట్ వినుకొండ రాజారావు వరల్డ్ వాటర్ డే సందర్భంగా రీజనల్ లేబొరేటరీ గుంటూరు ఇంటర్నల్ ట్రైనింగ్ ప్రోగ్రాం లో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రామకృష్ణ, నాగేశ్వరరెడ్డి, భాస్కరరావు, ధనలక్ష్మి,వాణి, కళ్యాణి, డాక్టర్ సిరాజుద్దీన్ డాక్టర్ శారద, తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నాగిశెట్టి మోహన్ దాస్ ఏకగ్రీవం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా నాగిశెట్టి మోహన్ దాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2024-25 సంవత్సర ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. ఈ మేరకు ఎన్నికల అధికారి పి.వి.ఎస్ గుప్తా ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ జాబితాను శుక్రవారం ప్రకటించారు.



ఒంగోలు బార్ అసోసియేషన్ 2024-25 సంవత్సర నూతన కమిటీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా నాగిశెట్టి మోహన్‌దాస్ ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి గుప్తా తెలిపారు. అదే విధంగా ప్రధాన కార్యదర్శి పదవికి ఏల్చూరి సురేంద్రబాబును క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శి నాగిశెట్టి సాంబశివరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్ష పదవికి మేటుపల్లి వీర వెంకట శేష వేణు గోపాల్, సలగల జగ్జీవన్‌రావు, మహిళా ప్రతినిధి పదవికి కాకర్ల ఆదిలక్ష్మి, తెలగతోటి జ్యోతి, సంయుక్త కార్యదర్శి పదవికి చందవరపు సురేష్ బాబు, సానికొమ్ము రామిరెడ్డి, గ్రంథాలయ కార్యదర్శి పదవికి పసుపులేటి గోపాలరావు, పెద్దిరెడ్డి వెంకటేష్, ఖజానా అధికారి పదవికి గోపిశెట్టి లక్ష్మీ నారాయణ, ముద్దా హెలీనా, దీపలత పోటీ చేయనున్నట్లు ఎన్నికల అధికారి పిఓఎస్ గుప్తా తెలిపారు. ఎన్నికల నిర్వహణ అధికారులు కె.ఆర్ తిమోతిపాల్, డి.ఎస్ చక్రవర్తి, బి. శ్రీనివాసరావు, ఎస్‌కె సంధానీలు పాల్గొన్నారు.


**CHANGE**

I, AKKALA JAGAPATHI REDDY, S/o. AKKALA VENKATRAMIREDDY, resident of D.No.7-192, Pedapuluguvaripalem Village, Karlapalem Mandal, Bapatla District., A.P., Pin – 522111. My son's Akkala Srikanth Reddy date of birth was mentioned as 13.08.2012 in my Army part-II orders IAF-958 instead of 13.05.2012. Hence I request to the hon'ble authority to correct my son's date of birth as 13.05.2012 vide affidavit dated 16.03.2024 before notary, Bapatla.


## గంగమ్మతల్లి ప్రతిష్ఠ విగ్రహ గ్రామోత్సవం





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో డిజిపేట రహదారి కెజిబివి ప్రక్కన నూతనంగా నిర్మించిన గంగమ్మ తల్లి దేవస్థానం విగ్రహప్రతిష్ఠ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం గంగమ్మతల్లి, శిఖర కలశం, పోతురాజు, ఉత్సవ విగ్రహాల గ్రామోత్సవం వైభవంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఉదయం దేవస్థానం కళశారాధన మండలంలో ఉభయదాతలచే వేద పండితులు గణపతి వివిధ హోమ పూజలు నిర్వహించి అనంతర మేళ తాళాలతో వాయి ద్యాలతో గంగమ్మ పుట్ట వద్దకు వెళ్లి పుట్టబంగారం తీసు కుని దేవస్థానం మండ పారాధనలో ఉంచి పూజలు చేశారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ మీద ప్రతిష్ఠ, ఉత్సవ విగ్రహాలను ఉంచి వేదపండితులు బ్రహ్మణోత్తములు నిర్వాహకులు పూజలుచేసి మేళతాళాలు తప్పెట్లు బాణసంచా పేలుళ్ళ మధ్య సిఎస్ పురం ప్రధాన రహదారి వెంబడి బొల్లావులతో నృత్యం చేస్తూ పట్టణంలో పలు వీధుల్లో తిరిగి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ పెద్దలు, నిర్వాహకులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## బాలా త్రిపుర సుందరి దేవికి విశేష పూజలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో స్వయంభుగా వెలసిన శ్రీమతి బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయంలో పండుగ రోజుల్లోనే కాదు నెలలోని ప్రతి శుక్రవారం, ఆదివారం భక్తులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేసి ఆలయంలోని అమ్మవారి శ్రీ చక్రపీఠం వద్ద ఆలయ ప్రధాన అర్చకులు పాలంక ప్రసాద్ శర్మ వేదమంత్రాలతో భక్తులతో ప్రత్యేక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆలయంలోని శ్రీ చక్రపీఠం వద్ద ప్రత్యేక కుంకుమార్చన చేసి గర్భగుడిలోని అమ్మవారికి కర్పూర నీరాజనాలతో పూజలు చేసి దర్శించుకున్నారు. భక్తులకు పాలంక ప్రసాద్ శర్మ తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. శనివారం శని త్రయోదశి కావడంతో అమ్మవారి ఆలయానికి ముందుగానే భక్తులు చేరుకొని ఆలయంలో నిద్ర చేసి పూజలు చేసి దర్శించుకుని వెళ్తుంటారు. ఇప్పటికైనా నూతన పాలకమండలి అధ్యక్షులు సభ్యులు ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యం కల్పించాలని కోరుకుంటున్నారు.


**పేటేరు గ్రామపంచాయతీ - రేపల్లె మండలం, రేపల్లె**

**టెండర్ ప్రకటన**

బాపట్ల జిల్లా రేపల్లె మండలం పేటేరు గ్రామపంచాయతీకి 01.04.2024 నుండి 31.03.2025 వరకు అవసరమైన సామానులు టెండరు పద్ధతిపై అందించుటకు దరఖాస్తులు కోరడమైనది. పూర్తి చేసిన దరఖాస్తులు ఈనెల 23వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు పంపించాలి. దరఖాస్తుల పరిశీలన ఈనెల 24వ తేదీ ఉంటుంది. పూర్తి వివరాలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదించగలరు.

| వ. నెం. | పని వివరములు |
|---|---|
| 1. | ఎలక్ట్రికల్ సామానులు విడిభాగాలు |
| 2. | పిడబ్ల్యూఎస్ సామానులు విడిభాగాలు |
| 3. | చేతి పంపుల సామానులు విడిభాగాలు |
| 4. | స్టేషనరీ సామానులు అందించుట |

కార్యదర్శి,
గ్రామపంచాయతీ పేటేరు.

**పేటేరు గ్రామపంచాయతీ - రేపల్లె మండలం, రేపల్లె.**

**పోస్టులు భర్తీకి ప్రకటన**

బాపట్ల జిల్లా రేపల్లె మండలం పేటేరు గ్రామపంచాయతీ పరిధిలో ఈ క్రింది ఇవ్వబడిన కాంట్రాక్టు పద్ధతిన పోస్టుల భర్తీకి అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించటం జరుగుతుంది

| వ. నెం | పని వివరములు | సంఖ్య |
|---|---|---|
| 1. | పారిశుద్ధ్య సిబ్బంది ఖాళీలు | 3 |
| 2. | మోటరు ఆపరేటర్లు, పైప్‌లైన్ ఫిట్టర్లు | 2 |
| 3. | చేతిపంపుల రిపేరు వర్కర్ | 1 |
| 4. | ఎలక్ట్రీషియన్ | 1 |
| 5. | పారిశుద్ధ్య ట్రాక్టర్ డ్రైవర్ | 1 |

పై పోస్టులకు గాను 01.04.2024 నుండి 31.03.2025 వరకు కాంట్రాక్ట్ పద్ధతిపై పని చేయుటకు దరఖాస్తులు చేసుకునేందుకు ఈనెల 23వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు దరఖాస్తులు చేసుకోవాలి. దరఖాస్తుల పరిశీలన ఈనెల 24వ తేదీ ఉంటుంది పూర్తి వివరాలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదించగలరు

కార్యదర్శి,
గ్రామపంచాయతీ పేటేరు.

## బార్ అసోసియేషన్ సభ్యులుగా ధర్మతేజ నామినేషన్



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె న్యాయవాదుల సంక్షేమ సంఘు అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా యువ న్యాయవాది వై ధర్మతేజ శుక్రవారం తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి గుజ్జర్ల మూడి ప్రశాంత్ కుమార్ కు అందజేశారు. ఈ సం దర్భంగా ధర్మ తేజ మాట్లాడు తూ గ్రామీణ ప్రాంతాల నుంచి ఎందరో తెలిసి తెలియక చేసిన చిన్న చిన్న పొర పాట్లు వల్ల కోర్టు దాకా రావాల్సి వస్తుందని అలాంటి వారి కి సహాయం చేయడానికి ముందుంటానని తేజ తెలిపారు.

## ఎన్నికల కమిషన్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో 18 పోలీసు ఫ్లైయింగ్ స్క్వాడ్ టీములు నిరంతరం గస్తీ కాస్తాయని, ఫిర్యాదుల కోసం సీ-విజిల్ యాప్ చరవానిలో ఇన్స్టాల్ చేసుకుని ఫిర్యాదులు చేయాలని, బాపట్ల జిల్లా సరిహద్దుల్లో తొమ్మిది చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, ఎన్నికల కోడ్ అమలుకు 29 టీములు నిరంతరం విధులు నిర్వహిస్తారని,పాత నేరస్తులు 419 మంది, 7,312 మంది అల్లరి మూకలపైనా బైండోవర్లు,ఇప్పటికే రూ. 2.45 కోట్ల నగదు, రూ. 50 లక్షల మద్యం, 25 లక్షల విలువచేసే గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు, జిల్లాకు రెండు బెటాలియన్ల బీఎస్ఎఫ్ బలగాలు, సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు కవాతులు నిర్వహిస్తున్నారని తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ



కర్లపాలెం,మేజర్‌న్యూస్: అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం పంచాయతీ రాజీవ్ నగర్ లోని పారిశుద్ధ్య కార్మికులు,గ్రీన్ అంబాసిడర్లు ,ట్రాక్టర్ డ్రైవర్లు 11 మందికి దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారో గ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఇబ్రహీం, షేక్ జిలాని ,షేక్ రియాజ్ ,షేక్ జబివుల్లా, పఠాన్ జుబెర్ ఖాన్ పాల్గొన్నారు.

## పట్టణంలో పోలీసులు కవాతు



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని కందులాపురం సెంటర్, బస్టాండ్ పరిసర ప్రాంతాలలో డిఎస్పి బాలసుందర్రావు ఆధ్వర్యంలో పోలీసు కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ బాలసుందర్రావు మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు ప్రజలు ప్రతి ఒక్కరు నిర్భయంగా పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకో వాలని కోరారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ఎన్నికల విధులకు ఆటంకం కలిగించిన వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ బాల సుందర్రావు ప్రజలను హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో ట్రైనింగ్ డిఎస్పి, సిఐ రామకోటయ్య, ఎస్సై పులి రాజేష్, కేంద్ర బలగాలు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్ఆర్సీపీ అభ్యర్థి కెపి నాగార్జున రెడ్డి విస్తృత పర్యటన





బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని పలు పంచాయతీలలో బేస్తవారిపేట మండల పరిషత్ అధ్యక్షులు వేగినాటి ఓసురా రెడ్డి ఆధ్వర్యంలో గిద్దలూరు నియోజకవర్గ వైయస్సార్‌సిపి అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి కోనపల్లి గ్రామంలో వెలసిన తిరుమల శ్వరుని ఆలయంలో పూజలు నిర్వహిం చారు నాగార్జున రెడ్డిని స్థానిక నాయ కులు, కార్యకర్తలు శాలువా పూలమా లలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కోన పల్లి పంచాయతీలోని వైఎస్ ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో మండల పరిషత్ అధ్యక్షులు వేగినాటి ఓసురా రెడ్డి అధ్యక్షతన పరిచయ కార్యక్రమాలు నిర్వహించారు. ఓసురా రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గం వైయస్సార్సీపి శాసనసభ అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డిని 2019లో ఎలాగైతే అన్నా రాంబాబుని గెలిపించామో అలాగే మన పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నాగార్జున రెడ్డి గెలిపించాలని కార్యకర్తలను, నాయకులను కోరారు. కుందూరి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ మా తండ్రి కొండారెడ్డి గత 50 సంవత్సరాలుగా నాలుగు సార్లు రెండుసార్లు సమితి ప్రెసిడెంట్‌గా రాజకీయాలలో ఉంటూ ప్రజలకు సేవ చేసిన కుటుంబమని అలాగే మా మామ ఉడుముల శ్రీనివాసరెడ్డి మాజీ శాసనసభ్యులు 50 సంవత్సరాలుగా రాజకీయంలో ఉం టూ, కంభం శాసనసభ్యులుగా ఉన్న కుటుంబం అని, మేము కార్యకర్తలకి నాయకులకి, ప్రజలకి నిత్యం అందుబాటులో ఉంటూ మీకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సేవలు చేసు కుంటానని విన్నవించారు. అలాగే గత ఐదు సంవత్సరాలు జగనన్న పథకాలు పార్టీలకు అతీతంగా ఎటువంటి అవినీతి కి తావు లేకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి చేరాయని ఓటు అడిగే హక్కు మన పార్టీకే ఉందని ప్రతి నాయ కులు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి మన పార్టీకి ఓటు వేయాలని మీరు తెలియజేయాలని కోరారు. అలాగే మం డలంలోని సింగరపల్లి పంచాయతీ గలిజేరుగుల పివిపురం, అక్కపల్లి బసినపల్లె, పిటికాయ గుల్ల కొత్తపల్లి, పెద్ద ఓబునేనిపల్లి పలు పంచాయ తీలలో విస్తృత పర్యటన చేశారు. ఈ కార్యక్ర మంలో జడ్పిటిసి బల్లమూడి వెంకట రాజయ్య, మండల కన్వీనర్ కొండ రఘునాథరెడ్డి, మండల జెసిఎస్ కన్వీన ర్ టీవీఎస్ శర్మ, వైస్ ఎంపీపీ కాజా మియా, ఈశ్వర్ రెడ్డి మాజీ జెడ్పి టిసి ఐజయ్య, మండలం లోని వైఎస్ ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బ్యాంక్ ఖాతాలను స్తంభింప చేయడం బీజేపీకి తగదు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సైదా పాత్రికేయులతో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం, కాంగ్రెస్ బ్యాంక్ ఖాతాలను స్తంభింప చేయడం దుర్మార్గపు చర్యగా వర్ణించారు. ఇది కేవలం కాంగ్రెస్ పార్టీని ఆర్థికంగా బలహీన పరిచేందుకు బిజెపి పార్టీ పన్ని న కుట్రలో భాగమన్నారు. కాంగ్రెస్ బ్యాంక్ ఖాతాలను స్తంభింప చేయడం, దేశంలో ప్రజాస్వామ్యాన్ని స్తంభింప చేయడం కాదా అని అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలన్నిటిని 10 సంవత్సరాలలో బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసింది అన్నారు బిజెపి పాలనలో, ప్రజలకు ఎలాంటి ఉపాధి లేక, యువత నిరుద్యోగంతో, పెరిగిన ధరలతో, రైతులకు గిట్టుబాటు ధరలు లేక దేశంలో పరిస్థితులు ధ్వంసం అయ్యాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య బద్ధంగా కాంగ్రెస్‌ని ఎదుర్కోలేక భారత ప్రధాని మోడీ అనేక రకాల కుయుక్తులకు పాల్పడుతున్నారు. పారిశ్రామికవేత్తల్ని, కాంట్రాక్టర్లను సిబిఐ, ఈడి ఇన్కమ్ టాక్స్ రైడింగులు చేయించి భయభ్రాంతుల కుగురిచేస్తున్నాడన్నారు. ఎలక్ట్రికల్ బాండ్స్ ముసుగులో వేలకోట్లను దండుకున్న బిజెపిరానున్న ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమన్నారు. ఓటమి భయంతోటి ఇలాంటి చౌకబారు చర్యలకు మోడీ ప్రభుత్వం పాల్పడుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి కూటమికి 150 సీట్లు కూడా రావని జోష్యం చెప్పారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడటం తథ్యమన్నారు.

## నవరత్నాల అమలుతో వైసీపీ విజయానికి బాటలు: జంకె



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పేద ప్రజానీకం అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి విజయానికి బాటలుగా మారనున్నాయని ఏపీఐఐసి చైర్మన్ ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మార్కాపురం మండలం లోని , జమ్మనపల్లి గ్రామ ంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వ ంలోనే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథం గా భావించి అమలు చేసిందన్నారు. నవరత్నాలు అమలుతోపాటు హామీ ఇవ్వని పథకంలో సైతం అమలు చేసి ప్రజల మనస్సులో చేరగని ముద్ర వేసుకుందన్నారు. అవినీతికి తావు లేకుండా ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు నేరుగా అందించి అర్హత గల ప్రతి లబ్ధిదారునికి మేలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలుని చూసి ఓర్వలేని టిడిపి నాయకులు చేస్తున్న దుష్ప్రచారలను ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారన్నారు. ప్రతి కుటుంబానికి మేలు చేసే విధంగా పరిపాలసాగించిన వైఎస్ఆర్సిపి కి ఎలా ఉన్నా ఎన్నికల్లో ప్రజలంతా అండగా నిలిచి ఘనవిజయాన్ని చేకూర్చాలని కోరారు. రేపు జరగబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా అన్నా రాంబాబు, పార్లమెంట్ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, పార్టీ నాయకులు బండి కృష్ణారెడ్డి, రమణారెడ్డి,గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని అనుసరించాలి



నగరం, మేజర్‌న్యూస్ : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఇప్పటి నుంచి ఎన్నికలు ముగిసేంత వం˘కు ఆయా పార్టీల అభ్యర్థులు, ఇతర నాయకులపై నిఘాతో పనిచేయాలని, గ్రామాల్లో ఎన్నికల నియమావళికి భిన్నం గా ప్రవర్తిస్తూ ప్రజల శాంతి భద్రతలకు భంగం కలుగజేసినా తమ దృష్టికి తీసుకురావాలని స్థానిక మండల తహశీల్దారు శిల్ప అన్నారు. శుక్రవారం మండల తహశీల్దారు కార్యాలయంలో మండ˘లంలోని ఆయా గ్రామ పంచాయితీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికా రులతో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, సి-విజిల్‌లో ఆన్‌లైన్‌లో నమోదైన ఫిర్యా దులపై సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహ కరి ంచాలంటూ ఆమె దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయితీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అడుగంటి పోతున్న భూగర్భ జలాలు పరిరక్షించుకోవాలి: రావూరి



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: నీరు లేనిదే మానవ మనుగడ లేదని, నీటి కొరకు యుద్ధాలు జరిగిన సంద ర్భాలు కూడా ఉన్నాయని కాబట్టి మానవాళికి అత్యంత అవసరమైన నీరు వృధా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. వి. శ్రీనివాసరావు అన్నారు.వ్యవసాయ కళాశా లలో అగ్రానమి, సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ప్రపంచ జల దినోత్సవ సభకు అధ్యక్షత వహించిన ఆయన నీటి గురించి విద్యార్థులకు వివరిస్తూ పెరుగుతున్న జనాభా అవసరాలను గుర్తించి నీటిని పొదుపుగా వాడుకో వలసిన అవసరం ఉందని, ఈ విషయాన్ని సమాజంలో ప్రచారం చేయవలసిన బాధ్యత విద్యార్థులకు ఉంద న్నారు.సేద్య విభాగాధిపతి డా. కె.చంద్ర శేఖర్ ప్రపంచ స్థిరత్వానికి, శ్రేయస్సుకు నీరు పోషించే కీలక పాత్రపై ఈ ఏడాది వాటర్ ఫర్ పీస్ అను సందేశం నిర్దేశించ బడిం దన్నారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన విశ్రా ంత ప్రొఫెసర్ డా. రావూరి వీర రాఘవయ్య మాట్లా డుతూ మారు తున్న విపరీత వాతావరణ పరిస్థితుల వలన భూగర్భ జలాలు అడుగంటిపోతు న్నాయని, వాటిని పరిరక్షించవ లసిన అవసరం ప్రపంచ వ్యాప్తంగా ఉం దన్నారు. జీవించ డానికి అవసరమైన నీరు ఈ రోజు మరణించ డానికి కారణమవుతుందని, వాతావరణ కాలుష్యమే అందుకు కారణమని, కలుషితమైన నీరు త్రాగి అనారో గ్యం పాల వడమేకాక లక్షలాది మంది మరణిస్తున్నారని, రవాణా సాధనంగా ఉపయోగించే నీటినే రవాణా చేసుకోవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. నీటిని సద్విని యోగం చేసుకోవలసిన ఆవశ్యకతను, వ్యవసాయరం గంపై నీటి ప్రభావాన్ని ఆత్మీయ అతిధి విశ్రాంత ప్రొఫె. సర్ డా.పి.వి.ఎన్. ప్రసాద్ సోదాహ రణంగా వివరిం చారు. ఈ సందర్భంగా జల దినోత్సవ ప్రాము ఖ్యతపై విద్యార్థులకు నిర్వహిం చిన క్విజ్ మరియు వక్తృత్వ పోటీలలో విజేతలకు డా. ఆర్. వీర రాఘవయ్య బహు మతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో డా. కె.హే మ, డా.వి. సీతారాంబాబు, డా. బి.అపర్ణ తదితర టీచిం గ్ స్టాఫ్, డా. సిద్ధార్థ నాయక్, డా. బి. సురేష్ కుమార్, డా. పి గౌతమి, డా. జి. శ్రావణలక్ష్మి తదితర టీచింగ్ అసోసియేట్లు, పి.జి, పి.హెచ్.డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## 364 మంది రోగులకు వైద్య పరీక్షలు



నగరం, మేజర్‌న్యూస్: మండలంలోని ధూళిపూడి పిహెచ్‌సి పరిధిలోని పమిడిమర్రు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద శుక్రవారం ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. శిబిరంలో అనారోగ్యంతో బాధపడుతున్న 364 మంది రోగులకు వైద్యులు ఎం. రత్నకుమారి, సౌమ్య, నజీలపర్వీన్, ఆర్. జాన్‌ప్రసాద్, రమేష్‌లు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులతో కలిపి మొత్తం 34 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో ఐదుగురిని ఆపరేషన్ కోసం కార్పొరేట్ వైద్యశాలకు రిఫర్ చేశారు. కార్యక్రమంలో ధూళిపూడి సిహెచ్‌ఓ ఎస్. బాబురావు, పంచాయితీ కార్యదర్శి భాగ్యరాజు, సూపర్‌వైజర్లు త్యాగరాజు, కోటేశ్వరమ్మ, స్వర్ణలత, వైద్య, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతతగా ఓటు హక్కు వినియోగానికి ఫ్లాగ్ మార్చ్



నగరం, మేజర్‌న్యూస్ : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలంటూ శుక్రవారం మండల కేంద్రమైన నగరం, పూడివాడ గ్రామాల్లో పోలీసులు, పారా మిలిటరీ సిబ్బంది ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఓటు హక్కు వినియోగంలో ఎలాంటి అవరోధాలు సృష్టించినా ఉపేక్షించేది లేదని సబ్ ఇన్‌స్పెక్టర్ పి. కోటేశ్వరరావు హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక పోలీసులు, పారా మిలిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ లను ఆరోగ్యశ్రీ అధికారులు ఆకస్మిక తనిఖీ



కొల్లూరు, మేజర్‌న్యూస్: ఆరోగ్య శ్రీ అధికారి డాక్టర్ ప్రవీణ్ కొల్లూరు అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ చేశారు ప్రజలకు అవసరమయ్యే సరైన అధునాతన పరికరాలు, గురించి మరియు ప్రజలకు ఏ విధంగా సిబ్బంది అందు బాటులో వైద్యం అందిస్తున్నారు వాటి గురించి పరిశీలి ంచి సిబ్బందికి, తగు సలహాలు సూచనలు అందించారు సకాలంలో ప్రజలకు వైద్యం అదేవిధంగా చూడాలన్నారు సంఘటన స్థలానికి 20 నిమిషాలలోపు చేరుకోవాలని సూచించారు ఈ తనిఖీలో జిల్లా మేనేజర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

## కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాలలో ఇంటర్ ఉచిత ప్రవేశం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారి పల్లె కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ప్లస్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి రెండవ సంవత్సరాల ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు బైపీసీ ఎంపిసి గ్రూపులలో ఉచితప్రవేశం కలదని అదేవిధంగా విద్యార్థులకు కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు సహకారంతో ఉచితభోజనం వసతులు కల్పించనున్నట్లు కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతిరావు, ప్రిన్సిపాల్ యన్ తిరపతయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో తరగతి గదులు, క్రీడా మైదానం, అనుభవజ్ఞులైన అధ్యాపక సిబ్బందిచే బోధన, కార్పొరేటు స్థాయి వసతులు ఉన్నట్లు అదేవిధంగా విద్యార్థులకు ఒక్క రూపాయి ఖర్చులేకుండా విద్యాసామాగ్రి వసతులు కదిరిబాబురావు సహకారంతో కల్పిస్తున్నట్లు సి.ఎస్.పురం పరిసర మండలాల విద్యార్థుల తల్లిదం డ్రు లు గమనించి అవకాశాలు వినియోగపరచు కొని పిల్ల ల బంగారు భవిష్యత్తుకు బాట వేయాలని ప్రతిఒ క్కరు అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ చలప తిరా వు, ప్రిన్సిపాల్ యన్.తిరపతయ్య ఒకప్రకటనలో తెలిపారు.

# వైసీపీ సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి గెలిపించండి: దద్దాల



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్ : జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని వైసిపి సంక్షేమ ప్రభుత్వం తిరిగి రావాలని ప్రజలు ఆశీర్వదించి అండగా నిలబడి ఎమ్మెల్యేగా భారీమెజారిటీతో గెలిపించాలని కనిగిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ ప్రజలను కోరారు. శుక్రవారం మండలంలోని వెంగనగుంట, పెదగోగులపల్లి, కె.అగ్రహారం, రెడ్డిగారికొత్తపల్లి, పెదరాజుపాలెం పంచాయితీలలో ప్రజాప్రతి నిధులు నాయకులతో కలిసి విస్తృతప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో స్థానిక నాయకులు ప్రజలు ఘనస్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా దద్దాల ఆయా గ్రామాలలో ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను వివరించి సంక్షేమపాలన అందించడానికి ప్రజలు సహకరించాలని అదేవిధంగా రాష్ట్రంలో ప్రజాసంక్షేమం అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి గతఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని చెప్పిన సమయంలో లబ్ధిదారులకు అందించి ఎన్నికల ప్రణాళికలో 99శాతం హామీలు నెరవేర్చి కుల, మత వర్గ పార్టీలకతీతంగా అందించి సామాజిక న్యాయం పాటించిన ఘనత సీఎం జగన్మోహనరెడ్డికి దక్కుతుందని అదేవిధంగా ప్రతిఒక్కరు వైసిపికి అండగా నిలబడి కనిగిరి ఎమ్మెల్యేగా నన్ను ఆశీర్వదించి అండగా నిలబడి ఆదరించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధిచేసే అవకాశం కల్పించాలని ఫ్యాను గుర్తుపై ఓటువేసి ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని భారీఆధిక్యంతో గెలిపించాలని దద్దాల కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దద్దాలనారాయణ, జడ్పిటిసిలు గుంటక తిరుపతిరెడ్డి, మేకల శ్రీనివాసులు యాదవ్, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు బి.వెంకటయ్య, జెసియస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, యూత్ అధ్యక్షుడు బి.రమణయ్య, సర్పంచులు ముత్యాల భారతి నారాయణరెడ్డి, షేక్ ఖాదరబీ బుజ్జి, మద్దిశెట్టి శైలజ నరసింహ, పందిళ్ళ నాగమణి, చెరుకుపల్లె రాధాకృష్ణారెడ్డి, ముప్పాళ్ల సరోజనమ్మ వసంతరాజు, వై.నాగేంద్ర, సిహెచ్ రాధలక్ష్మీనారాయణ, ఏ.లక్ష్మీదేవి నారాయణరెడ్డి, వై.ప్రవీణ్, నాయకులు పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి, మిరియం వెంకటేశ్వర్లు, డి.జయరెడ్డి, కె.భాస్కరరెడ్డి, పులి రామిరెడ్డి, బసివి శేఖర్, దనేంకుల నాగేంద్ర, యం.మొరార్జీ, డియన్ఆర్, బి.దేవరాజు, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ జల దినోత్సవ కార్యక్రమం




బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ జల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్ మాట్లాడుతూ భూగోళం మీద నీటి వనరులలో 99% ఉప్పునీరు అని త్రాగడానికి ఉపయోగపడే జలాలు కేవలం ఒక శాతం మాత్రమే ఉన్నవి అని తెలిపారు. జీవం నీటితో మొదలైందని ప్రకృతి నీటి తోనే నడుస్తుందని కావున అభివృద్ధి జరగాలంటే నీటి వనరులు ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రపంచంలో కోట్లాది మంది త్రాగటానికి నీరు ఎంతో అవసరమని కావున నీటిని వృధాగా నేలపాలు కాకుండా వ్యర్థాలతో కలుషితం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రతి పౌరునికి ఉన్నదని తెలిపారు . ఈ సందర్భంగా కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ డి. నిరంజన్ బాబు మాట్లాడుతూ శుద్ధ జల ఆవశ్యకతను తెలుపుతూ నీటిని వృధా చేయటం సృష్టికి సమస్త ప్రాణికోటికి వ్యతిరేకమని ప్రతి నీటి బొట్టు విలువైందని తెలిపారు. ఈ సంవత్సరం శాంతి కోసం నీటిని అందించండి అను నినాదాన్ని ఐక్యరాజ్యసమితి ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం కాలుష్య నివారణలో భాగంగా మెరైన్ పోలీస్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో విద్యార్థుల చేత సూర్యలంక బీచ్ ను పరిశుభ్రం చేయు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెరైన్ డిపార్ట్మెంట్ పోలీస్ అధికారి అమరేశ్వర రావు వారి సిబ్బంది తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్స్ కె. రాజేంద్ర, వై .శృతి, అధ్యాపకులు కృష్ణ కౌండిన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలు





సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వేములపాడు గ్రామంలో రెండు విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా మారినట్టు దీనిపై పలు పర్యాయాలు విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసినను నేటి వరకు స్పందించలేదని వేములపాడు టిడిపి అధ్యక్షులు మారెళ్ళ శ్రీనివాసరావు ఆరోపించారు. సంతనూతలపాడు గ్రామంలోని పోస్ట్ ఆఫీస్ సమీపంలోని ఒకటవ వార్డు నందు ఒక విద్యుత్ స్తంభం అడుగున బాగా విరిగి ప్రమాదకరంగా మారిందన్నారు. రహదారిలో విద్యుత్తు స్తంభంపై వైరులు తక్కువ ఎత్తులో ఉండి వేలాడుతూ ఉండటంవల్ల వాహనదారులు ట్రాక్టర్లు కర్ర లోడుతో వెళుతుంటే తరచూ ప్రమాదానికి గురవుతున్నాయన్నారు. దీనిపై పలు పర్యాయములు విద్యుత్ శాఖ అధికారులకు నేటి వరకు తెలియజేసినను తగుమేరకు స్పందించలేదని శ్రీనివాసరావు ఆరోపించారు. ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన ఆయా విద్యుత్ స్తంభాలను తొలగించి ప్రమాదాలు నివారించవల్సిందిగా వేములపాడు టిడిపి అధ్యక్షులు మారెళ్ళ శ్రీనివాసరావు కోరారు.

# ఘనంగా రాకేష్ వర్మ జన్మదిన వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశాన నరేంద్ర వర్మ తనయుడు రాకేష్ వర్మ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన జన్మదిన కేక్ కట్ చేయగా నాయకులు, కార్యకర్తలు రాకేష్ వర్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు వై.భూపతిరావు, నక్కల వెంకట స్వామి ,జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి ,షేక్ బాజి ,పఠాన్ అహ్మద్ బాష, బొద్దుకురి విజయ ,కుమ్మరికుంట దాస్ ,రఫి ,ఖాజా ,పిట్ల వసంతరెడ్డి ,పీటా శ్రీనివాసరావు, దొప్పలపూడి రాజశేఖర్ ,సమ్మెట నాగేంద్ర రెడ్డి ,కంచాల నాగిరెడ్డి ,ఉప్పలపాటి వెంకటేశ్వరరాజు ,చిన్న ,బుల్లియ్య ,యిర్మియా ,వెంకటరా మరాజు ,తదితరులు రాకేష్ వర్మకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## దాడి చేసిన కోటేశ్వరరావుపై చర్యలు తీసుకోవాలి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: కొండ్రు హరిబాబుపై దాడి చేసి గాయపరిచి చంపటానికి ప్రయత్నించిన పోటు కోటేశ్వరరావుపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య డిమాండ్ చేశారు. మండలంలోని శివరాంపురం గ్రామ నివాసి కొండ్రు హరిబాబు తండ్రి చిన్న రత్నం(33) ఎస్సీ మాదిగ, తండ్రి చిన్న రత్నం ఇతను గత ఐదు సంవత్సరముల నుండి తాళ్లూరు గవర్నమెంట్ మద్యం షాపులో సేల్స్ మెన్‌గా పని చేస్తున్నాడు. అక్కడే సూపర్వైజర్‌గా పనిచేస్తున్న పోటు కోటేశ్వరరావు అక్రమంగా మద్యం అమ్ముకుంటుంటే అడ్డు చెప్పాడని పై అధికారులకు ఇతనిపై చాడీలు చెప్పి హరిబాబుని ఈనెల 18న ఉద్యోగం నుండి తొలగించి వేశాడు. దానికి బాధపడిన హరిబాబు శుక్రవారం మధ్యాహ్నం శివరాంపురం నుండి చీమకుర్తి వెళుతుండగా చీమకుర్తి నుంచి తాళ్లూరు వస్తున్నటువంటి కోటేశ్వరరావు చీమకుర్తి వైపు అడ్డ రోడ్డు దగ్గర ఎదురుపడగా నా ఉద్యోగం అనవసరంగా తీపించావని అడగిన అతనిపై దాడి చేసి కులం పేరుతో తిట్టి చంపుతానని బెదిరించి కొట్టుచుండగా అటుగా దారిన వస్తున్నటువంటి హరిబాబుకి తెలిసిన వ్యక్తులు అతన్ని తీసుకొని ఒంగోలు రిమ్స్‌లో చేర్పించారు.

## ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు సమగ్ర ఉచిత వైద్యం

రేపల్లె, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పరిధిలోని సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత వైద్య నిర్ధారణ శిబిరానీ నిర్వహించామని జిల్లా సహిత విద్యా కోఆర్డినేటర్ ఎం జ్యోత్స్న తెలిపారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గల భవిత స్కూల్ నందు ప్రత్యేక అవసరాలు గల మానసి క వైకల్యం కలిగిన పిల్లలకు ఉచిత వైద్య నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ పిల్లలకు పుట్టుకతో వచ్చిన వైకల్యం పట్ల తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వైద్య పరీక్ష లు నిర్వహించడానికి ఆడియోలా జిస్ట్,సిజియోథెరపిస్ట్,ఆస్తామణలజిస్ట్, సైకాలజిస్ట్ డాక్టర్స్ బృందం హాజరై, అవసరమైన ఉపకరణాలు పొందుటకు సలహాలు సూచనలు అందించారు. అనంతరం దూరం నుంచి వచ్చిన పిల్లలకు భోజన వసతులు ట్రావెలింగ్ అలవెన్స్ ఇచ్చారు. కార్యక్రమంలో భవిత కేంద్రం ఉపాధ్యాయులు అనురాధ, శ్రీనివాస్ మోహన్, మహాలక్ష్మి పాల్గొన్నారు.

# యువత భవిష్యత్ చంద్రబాబుతోనే సాధ్యం

**- మాగుంట రాఘవరెడ్డి**

**- గోరంట్ల ఆధ్వర్యంలో ఓటు ఫర్ సి.బి.ఎన్**



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర యువత భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యం అని, దేశ, రాష్ట్ర భవిష్యత్తు యువత పైన ఆధారపడి ఉందని హర్షిణి కళాశాల అధినేత, దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గోరంట్ల రవికుమార్ అన్నారు. రవి కుమార్ ఆధ్వర్యంలో ఒంగోలులోని మంగమూరు రోడ్డులో గల శ్రీహర్షిణి డిగ్రీ కళాశాలలో ఓటు ఫర్ సి.బి.ఎన్



పేరిట విద్యార్థిని విద్యార్థులతో ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాగుంట రాఘవరెడ్డి మాట్లాడుతూ దేశ నిర్మాణం, సమాజ అభివృద్ధిలో యువత పాత్ర



చాలా ముఖ్యమైనదని, రాష్ట్ర భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంటుందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సరైన నాయకత్వం కావాలని అది చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబుని సీఎం చేయాలన్నారు. దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్‌కు టార్చ్ బేరర్ అని, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలంటే అది టిడిపితోనే సాధ్యమని ప్రతి మీ అమూల్యమైన ఓటును చంద్రబాబుకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాతా ప్రసాద్, బెల్లం సత్యనారాయణ, కుప్పా రంగసాయి, డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయసాయిరెడ్డిని సత్కరించిన బుర్రా మధుసూధన్‌యాదవ్

కందుకూరు, మేజర్‌న్యూస్: వైకాపా నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వి. విజయ సాయి రెడ్డి కందుకూరు నియోజకవర్గంలో పర్యటించారు. ఈసందర్భంగా విజయసాయిరెడ్డిని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూధన్‌యాదవ్ ఘనంగా ఆహ్వానించారు. పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.



# వైసీపీని ఓడించి బంగాళాఖాతంలో కలపాలి

- **స్వర్ణ యుగం తెలుగుదేశం జనసేన బిజెపి తోనే సాధ్యం**
- **ఓటు అనే వజ్రాయుధంతో సైకో జగన్‌ని చిత్తుగా ఓడించాలి**
- **ప్రజల ఆత్మ గౌరవానికి జగన్ అహంభావానికి యుద్ధం**
- **ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్**

పంగులూరు, మేజర్ న్యూస్: ఓటు అనే వజ్రాయుధంతో సైకో జగన్ ను గద్దె దించి వైసిపిని బంగాళాఖాతంలో కలపాలని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శుక్రవారం ముప్పవరం లోని మండల పార్టీ కార్యాలయంలో కొరిశపాడు మండలంలోని పి.గుడిపాడు, మేదరమెట్ల,తిమ్మనపాలెం,అనమనమూరు,తమ్మవరం,ఎర్రబాలెం,బొడ్డువాని పాలెం గ్రామాల శ్రేణులతో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ విడివిడిగా సమావేశమై తాజా రాజకీయ పరిస్థితులు, ఓటరు జాబితా పట్ల అప్రమత్తత, సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ మరో 51 రోజులలో టీడీపీ-జనసేన-బిజెపి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని, ప్రజలకు సుపరిపాలన అందించేందుకు ప్రజలు ప్రభుత్వాన్ని ఎన్నుకుంటున్నారని, అహంకారం ఉన్న వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాడని, జగన్ రెడ్డి అహంకారమే అతని రాజకీయ అంతానికి కారణమన్నారు. జగన్ సినిమా అయిపోయిందని మళ్లీ వైసీపీ జీవితంలో ఎప్పుడూ కూడా గెలిచే పరిస్థితి లేదని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు.





**వైసీపీని చిత్తుగా ఓడించాలి**

ఎన్నికల ముందు ఒక్క చాన్స్ అన్న జగన్ రెడ్డి నేడు పిడిగుద్దులు గుద్దుతున్నాడని. ఈ 5 ఏళ్లలో ఎవరి జీవితాల్లోనైనా వెలుగొచ్చిందా? ఊర్లు, ఊర్లు ఏకమై వచ్చే ఎన్నికల్లో ఓటు అనే ఆయుదంతో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించి బంగాళఖాతంలో కలపాలి. జగన్ రెడ్డి రాతియుగం పోయి తెలుగుదేశం, బిజెపి,జనసేన స్వర్ణయుగం తెలుగుజాతికి రావాలని అన్నారు. వచ్చే ఎన్నికలు అహంభావంతో విర్రవీగుతున్న జగన్ కి 5 కోట్ల మందికి జరుగుతున్న పోరాటమని,ఈ ఎన్నికల్లో సైకో జగన్ ని ఓడించి రాష్ట్రాన్ని గెలిపించాల్సిన ఆవశ్యకతను వివరించాలన్నారు, 5 ఏళ్లలో ప్రజల జీవన ప్రమాణాలు పెరగలేదు గానీ నిత్యావసర ధరలు అన్నీ పెరిగాయని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. నాసికరం మద్యం అధిక రేట్లకు అమ్ముతున్నారు, రూ. 60 ఉన్న క్వాటర్ బాటిల్ రూ. 200 పెంచారు. రూ. 140 ఉన్న టీవీకేబుల్ కనెక్షన్ నేడు రూ. 350కి పెరిగింది. నిత్యవసర ధరలు మండిపోతుంటే ప్రజలు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారన్నారు, గత తెలుగుదేశంపార్టీ పాలనలో సంక్షేమం, అభివృద్ధితో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపింది తెలుగుదేశంపార్టీయేనని, కష్టపడి పని చేసేవారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో బూత్,యూనిట్ ఇంచార్జ్ లు, కుటుంబ సారథులు,పేజీ నేస్తం సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు హాజరయ్యారు.

## పట్టణంలో శంఖారావం నిర్వహించిన ఇంటూరి సౌజన్య

**- టిడిపి అభ్యర్థి నాగేశ్వరరావును గెలిపించాలని ప్రచారం**

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణం 20, 21వార్డులలో శంఖారావం కార్యక్రమాన్ని కందుకూరు నియోజకవర్గ టిడిపి-బిజెపి-జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి



సౌజన్య నిర్వహించారు. వెంకయ్యనాయుడు హాస్పిటల్, కాళిదాసువారి వీధి ప్రాంతాలలో ఇంటింటికి తిరుగుతూ, భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంపిణీ చేశారు. రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో చంద్రబాబు మినీ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగానే సూపర్ 6 పథకాలను అమలు చేస్తారని, జగన్ చేతిలో అప్పుల కుప్పగా మారిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెడతారని సౌజన్య అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో యువకులు, నిరుద్యోగులను డ్రగ్స్ కు బానిసలుగా మార్చారని, జగన్మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్రం ఇంత దారుణంగా తయారవుతుందని అనుకోలేదని మహిళలు బాధపడ్డారు. ఇలాంటి దుర్మార్గుడు మరోసారి ముఖ్యమంత్రి కాకూడదని తామంతా కోరుకుంటున్నామని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ఇంటూరి నాగేశ్వరరావును గెలిపించాలని సౌజన్య అభ్యర్థించగా తప్పకుండా మద్దతిస్తామని వార్డు ప్రజలు తెలిపారు. కార్యక్రమంలో 20వ వార్డు అధ్యక్షుడు వడ్లమూడి చెంచు నారాయణ, 21వ వార్డు అధ్యక్షుడు పాకల మల్లికార్జున, స్థానిక నాయకులు వలేటి వెంకటేశ్వర్లు, యోగేశ్వరరావు, చీదెళ్ళ పిచ్చయ్య, రాయుడు, సంగా పాండురంగారావు, రమణమ్మ, నారాయణమ్మ, విజయలక్ష్మి, సోమమ్మ, పట్టణ మహిళా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, శ్రీలక్ష్మి, ద్రాక్షాయని, రత్తమ్మ, పార్వతి, ఎస్తేరమ్మ, రసూల్ బి, మాధవి, మమత, తదితరులు పాల్గొన్నారు.



## ప్రకాశంలో ధ్యానం క్లాసులకు సానుకూల స్పందన



కందుకూరు, మేజర్‌న్యూస్: ధ్యానం మానసిక ఉల్లాసానికి మూలాధారమని ప్రముఖ ధ్యానం మాస్టారు సాయిరామ్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ఓపెన్ ఆడిటోరియంలో ఫస్ట్ ఇయర్ బీ.టెక్, డిప్లమో విద్యార్థులతో ఆయన ధ్యాన అభ్యాసం చేయించారు. 20 నిమిషాల పాటు విద్యార్థులు ఏకాగ్రతతో చేసిన ధ్యానం మైండ్ ను బలోపేతం చేస్తుందని ఆయన వెల్లడించారు. చెడు ఆలోచనలకు దూరంగా ఉంచే శక్తి ధ్యానానికి ఉంటుందన్నారు. ధ్యాన అభ్యాసకులు ప్రతిక్షణం నవ్వుతూ ఉంటే జీవితం తలవంచి ముందుకు సాగనిస్తుందని రామ్ తెలిపారు.

**వారానికో రోజు ధ్యానం క్లాస్...**

ధ్యానం క్లాసు ముగింపులో విద్యార్థులతో ఆయన ముచ్చటించి, అభిప్రాయాలను సేకరించారు. ఏదైనా ఉపయోగం ఉంటుందని భావిస్తున్నారా? అని ఆయన ప్రశ్నించారు. మెజారిటీ విద్యార్థులు సానుకూలంగా స్పందిస్తూ వారానికి ఒకరోజు ఇటువంటి క్లాసులు నిర్వహించాలని అభ్యర్థించారు. వార్డెన్ ఒ.రజని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## టిఆర్ఆర్ డిగ్రీ కళాశాలకు న్యాక్ ఏ-ప్లస్ గ్రేడ్

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని టీ.ఆర్.ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రాష్ట్రంలోనే న్యాక్ అత్యుత్తమ ఏ-ప్లస్ గ్రేడ్ లభించిందని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ తెలిపారు. బెంగుళూరులోని న్యాక్ కార్యాలయం విడుదల చేసిన ఫలితాల్లో టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏ-ప్లస్ గ్రేడును కైవసం చేసుకుంది. ఫిబ్రవరి 14 మరియు 15వ తేదీల్లో కళాశాలను సందర్శించిన న్యాక్ బృందం కళాశాలలో అమలవుతున్న బోధనా పద్ధతులను, పరిశోధన సామర్థ్యాన్ని, మౌలిక వసతులను, విద్యార్థుల యొక్క క్రీడా, సాంస్కృతిక మరియు విద్యా పరమైన సామర్థ్యాలను, కళాశాల పరిపాలనను,తదితర అంశాలను పరిశీలించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం.రవికుమార్ ఈ విజయానికి కృషి చేసిన ఐక్యుఏసి విభాగాధిపతి డాక్టర్ పి. రాజగోపాల్ బాబు విద్యార్థినీ విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని, అధ్యాపకేతర సిబ్బందిని, పూర్వ విద్యార్థులను మరియు దాతలను ప్రత్యేకంగా అభినందించారు.









# టిడిపిని గెలిపించండి

**చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం మరొకరికి అసాధ్యం: దామచర్ల సత్య**

**ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించండి**

**మాగుంట కుటుంబం మీ వెంటే నడుస్తుంది: మాగుంట రాఘవరెడ్డి**

టంగుటూరు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికలలో టిడిపి, బిజెపి, జనసేన కూటమి తరుపున ఎన్నికలలో పోటీ చేస్తున్న ఒంగోలు పార్లమెంటు టిడిపి అభ్యర్థి మాగుంట రాఘవరెడ్డిని, కొండపి ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి డాక్టర్ డోల బాలవీరాంజనేయ స్వామిని మండలంలోని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య టంగుటూరు మండల టిడిపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని అనంతవరం, వెలగపూడి, జయవరం, కాకుటూరువారిపాలెం, టంగుటూరు గ్రామాలలో రానున్న ఎన్నికలలో టిడిపి నాయకులను, కార్యకర్తలను సమయత్వం పరిచే కార్యక్రమంలో భాగంగా దామచర్ల సత్యతో పాటు ఒంగోలు పార్లమెంటు టిడిపి అభ్యర్థి కానున్న మా గుంట రాఘవరెడ్డితో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒక చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని, మరొక నాయకుడికి అది అసాధ్యమన్నారు. ఇప్పటికే గత ఐదు సంవత్సరాల నుండి రాష్ట్రం అభివృద్ధి నోచుకోకపోవడం బాధాకరమని తెలిపారు. రానున్న ఎన్నికలలో టిడిపిని గెలిపించుకుని మరల ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడిని చేసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. టిడిపి ప్రభుత్వంలో మత్స్యకారు కుటుంబాలు సంతోషంగా ఉండేవారని వారికున్న అవకాశాలలో జగన్ ప్రభుత్వం తీసివేసింది అని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల మంది మత్స్యకారులు ఉంటే కేవలం లక్ష మందికి సంక్షేమ పథకాలు అందించి జగన్ ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఆరోపించారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి చేయని మంత్రి సురేష్‌ను కొండపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పంపించడం ఏ మాత్రం ప్రయోజనం లేదని తేల్చి చెప్పారు. ఎర్రగొండపాలెంలో ఇప్పటికీ ఎన్నో గ్రామాల ప్రజలు త్రాగునీరు లేక అల్లాడిపోతున్నారని తెలిపారు. మంత్రిగా ఉండి జిల్లాకు ఒక అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని అలాంటి వ్యక్తిని కొండపి ప్రజలు ఓట్లు వేసి మోసపోవద్దన్నారు. వాలంటీర్లకు, ఉద్యోగులకు మంత్రి తాయులాలు ఇచ్చి ఎన్నికలలో గెలవాలని కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని తెలిపారు. కొండపి నియోజకవర్గం ప్రజలు తిరిగి మూడోసారి ముచ్చటగా ఎమ్మెల్యే స్వామిని గెలిపించాలని సిద్ధంగా ఉన్నారని దామచర్ల సత్య తెలిపారు. ఒంగోలు పార్లమెంటు టిడిపి అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసుల రెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఒంగోలు పార్లమెంటు టిడిపి అభ్యర్థి మాగుంట రాఘవరెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబం 30 సంవత్సరాలుగా ప్రకాశం జిల్లా ప్రజలతో కలసి ఉన్నట్లు గుర్తు చేశారు. అవినీతికి తావు లేకుండా ప్రజాసేవ పరమార్థంగా తమ కుటుంబం ప్రకాశం జిల్లా ప్రజలకు ఎనలేని సేవ చేసిందని తెలిపారు. తమ కుటుంబం ఒంగోలు పార్లమెంటు ప్రజల వెంటే నడుస్తుందని తెలిపారు. ఇంతవరకు తమ కుటుంబ సభ్యులను గెలిపించిన ఒంగోలు పార్లమెంటు ప్రజలు రానున్న ఎన్నికలలో తొలిసారిగా ఒంగోలు పార్లమెంటు టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపించవలసినదిగా మండల టిడిపి నాయకులకు కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. రానున్న ఎన్నికలలో కూటమి తరపున పోటీ చేస్తున్న కొండేపి ఎమ్మెల్యేగా డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామిని, తనను గెలిపించి చంద్రబాబు నాయుడుకి కానుకలుగా ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గ పరిశీలకులు అడక స్వాము లు, మండల టిడిపి అధ్యక్షులు కామని విజయ కుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, తెలుగు రైతు రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి, బెజవాడ వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్రఎస్సీ సెల్ నాయకులు ధర్నాసి బ్రహ్మానందం, మండలంలోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తపాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు 48 మంది టిడిపిలోకి చేరిక





పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: కొత్తపాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు దోమ నాగేశ్వరరెడ్డి, నాని ఆధ్వర్యంలో సుమారు 48మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు పిట్టలవానిపాలెం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కళ్ళం హరినాద్‌రెడ్డి, పిట్టల వేణుగోపాల్ రెడ్డి, అఫ్జల్, శ్రీధర్‌వర్మ, బోలగాని నారాయణ, కనుమూరి సాంబ మూర్తి రాజు, సుభాషిణి, నియాజి, దాసరి యోహాను తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల నియోజకవర్గ టిడిపి జనసేన బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి కుటుంబమును పలకరించి వారి ఆశీసులు తీసుకొని వారి భాదలు తెలుసుకున్న వాటి పరిష్కారమే లక్ష్యంగా నా ప్రయాణం ఉంటుంది. మీరు వేసే ఓటు మీ ఓటు మీ కుటుంబ భాద్యత తో పాటు ప్రజలందరు సంతోషం, నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఇవి అన్ని సాధ్యం కావాలి అంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తు పై ఓటు వేయాలని కోరారు. వైసిపి 5ఏళ్ల పాలనలో సాగునీటి కాల్వలు, మురుగు కాల్వలలో గుప్పెడు మట్టి కూడా తీయకుండ అన్నదాతలకు సమయానికి నీరు అందించలేకపోయారు.

ప్రతి పనిలో ఎక్కడ చుసిన అవినీతి మయంగా పాలన సాగించారు. మొన్నటిదాకా అవినీతి పాలనలో ఇబ్బంది పడిన ప్రజలు స్వచ్ఛమైన నిజాయతి పాలనా చూసేందుకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని నరేంద్ర వర్మ విజ్ఞప్తి చేసారు. అవినీతి అనే పదం నా నుంచి వినకుండా నిజాయతిగా పాలన ఇస్తానని నరేంద్ర వర్మ మాట ఇచ్చారు. రాబోయే ఎన్నికలయుద్ధంలో తెలుగుదేశం,జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

పార్టీలో చేరినవారిలో గుండుబోయిన శ్రీనివాసరెడ్డి, దోమ సుబ్బారెడ్డి, గుండు బోయిన రాఘవరెడ్డి, దోమ సంజీవరెడ్డి, అక్కల సాంబిరెడ్డి, దోమ సుబ్బారెడ్డి, దోమ వెంకటరెడ్డి, కుంచాల నాగిరెడ్డి, మారుబోయిన వీరారెడ్డి, అక్కల వెంకటరెడ్డి, అక్కల వీరారెడ్డి, కుంచాల వెంకటరామిరెడ్డి, పరిశా శ్రీనివాసరెడ్డి, పిట్టు సుబ్బారెడ్డి, పిన్న శ్రీనివాస్ రెడ్డి, అక్కల సుబ్బారెడ్డి, చీరాల రామస్వామి రెడ్డి,దోమ అబ్బులురెడ్డి, గాలి లోహయ్య, పి ఏసోబు, ఆర్ శ్రీను, పి ప్రభుదాసు, పి.కృపారావు, కే.పరిశుద్ధరావు, పరిశ పాపిరెడ్డి, దోమ నాగిరెడ్డి, కుంచాల నాగరాజు రెడ్డి, దోమ పెద్ద వెంకటరెడ్డి, తుమ్మ అంజయ్య, కోనేటి సత్య, కోనేటి సత్యం, కొమరగిరి రత్తయ్య, కోనేటి లక్ష్మయ్య, అక్కల భూషణ్ రెడ్డి, దోమ మల్లారెడ్డి, కుక్కల మహేష్, పరిస మణికంఠ రెడ్డి, డేగల బాలకృష్ణారెడ్డి, సమ్మెట పవన్ కుమార్ రెడ్డి, దోమ సాంబశివరెడ్డి, కుక్కల జైపాల్ రెడ్డి, దొడ్ల దేవేందర్‌రెడ్డి, దోమ విద్యార్థ రెడ్డి, అక్కల సాంబిరెడ్డి, గుండుబోయిన కృష్ణారెడ్డి, అక్కల ఆంజనేయులు రెడ్డి ఉన్నారు.



# చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు

**టిడిపి జెండా ఎగురవేద్దాం: ఎంఎం కొండయ్య**

**అంబేద్కర్ విగ్రహంకు నివాళులు, పట్టణంలో ప్రచారం**

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంఎం కొండయ్య పేరును చంద్రబాబు ప్రకటించిన నేపథ్యంలో ఆయన స్థానిక అంబేద్కర్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి పట్టణంలో ప్రచార క్యాంపింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు టిడిపి టికెట్ ప్రకటించడం పట్ల టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబుకు, యువనేత నారా లోకేష్‌కు, జనసేన వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజలు అందరూ తెలుగుదేశం పార్టీకి పూర్తి మద్దతు తెలియజేసి నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరవేసినందుకు కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ వైసిపి ప్రభుత్వంలో విస్తుపోయారన్నారు. ప్రజలు అందరూ మార్పు కోరుకుంటూన్నారని రాబోయే ఎన్నికల్లో టిడిపి జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలి అన్నారు. అనంతరం ప్రచార కార్యక్రమంలో భాగంగా వేటపాలెం మండలం దేశాయిపేటకు చేరుకున్నారు. ఆయన వెంట కొండయ్య తనయుడు గౌరీ అమృనాధ్, టిడిపి నాయకులు, పలువురు పాల్గొన్నారు.

# వైభవంగా హనీ కిడ్స్ స్కూల్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు




**అతిథిగా హాజరైన మేయర్ గంగాడ సుజాత**

**అలరించిన చిన్నారుల సినీ స్టెప్పులు**

**క్విజ్ విజేతలకు ట్రోఫీ ప్రదానం**







ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని రామ్ నగర్ 3వ లైన్‌లోని హనీ కిడ్స్ స్కూల్ ద్వితీయ వార్షికోత్సవ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత హాజరైయ్యారు. స్కూల్ ఫౌండర్ మేడికొండ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ మందలపు నరసింహారావు, కరస్పాండెంట్ మేడికొండ శిరీషాలు మేయర్‌కు ఘన స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో చిన్నారులు పలు సినీ గీతాలకు వేసిన స్టెప్పులు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ చిన్నతనం నుండే నాణ్యమైన విద్యను అందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాది రాయి వేస్తున్న హనీ కిడ్స్ స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఇంకా భవిష్యత్తులో ఎంతో మంది విద్యార్థులకు ఉజ్వల భవిత, భవిష్యత్తును అందించాలని ఆకాంక్షించారు. అనంతరం కెజి-2 విద్యార్థినీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించిన వంటల పోటీల్లో గెలిపొందిన విజేతలకు డైరెక్టర్ నరసింహారావు, కరస్పాడెంట్ శిరీషాలు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్లటూరు లో అశోక్ బాబు ఆత్మీయసమావేశం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మం డలం వెల్లటూరు గ్రామంలో వరి కూటి అశోక్ బాబు శుక్రవారం ఎన్నికల ప్రచార కార్యక్రమం సందర్భంగా తొలుత గ్రామంలో ఆత్మీయ సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముం దుగా వెల్లటూరులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం మోటూరు వారి పాలెం లో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ కట్లమ్మ తల్లి దేవాలయంలో అశోక్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం చర్చిలో ప్రార్థనలు చేశారు. తదనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహి ంచారు.ఈ ఎన్నికల ప్రచారంలో పెద్ద



ఎత్తున పార్టీ కార్యకర్తలు,ప్రజలు పాల్గొ న్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రవేశపె ట్టిన సంక్షేమ పథకాలే తనను వేమూరు నియోజకవర్గంలో అఖండ మెజారిటీతో ప్రజలు గెలిపిస్తారని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి తనపై పెట్టిన విశ్వా సాన్ని కచ్చితంగా గెలిచి తీరతానని ఆయ న విలేకరులతో అన్నారు.ఈ నియోజ కవర్గంలో ఉన్నటువంటి రెండు ఎస్సీ హాస్టళ్ళు మూయించారని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు అశోక బాబు మా ట్లాడు తూ నాడు-నేడు కార్యక్రమం క్రిం ద,ప్ర తి స్కూలును కార్పొరేట్ స్కూల్ గా తీర్చి దిద్దారని ఆయన అన్నా రు.కార్పొ రేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన జరు గుతుందని, జగనన్న గోరుముద్ద ద్వారా మంచి పౌష్టికాహారం పిల్లలకు అందుతు ందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీపి దావూరి వెంకట లలిత మల్లే శ్వరరావు, జడ్పిటిసి తిరుపీ దులు ఉద యభాస్కరి బాలాజీ,భట్టిప్రో లు గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి చన్నయ్య, నాయకులు బండారు శ్రీని వాసరావు, మోటూరు చౌదరి,తదితర ప్రతినిధులు, కార్యకర్తలు,పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యేలు కేపి, అన్నా, షంషేర్ అలీబేగ్



మార్కాపురం, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ మాసం సం దర్భంగా శుక్రవారం సాయంత్రం పట్టణంలో వైసిపి మై నారిటీ నాయకులు మాజీ జడ్పీటిసి జాకీర్, వారి సోద రుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు, మార్కాపురం ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, కేపీ నాగార్జున రెడ్డి, ఏపీ రాష్ట్ర మైనారి టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్, బిసి బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పిఎల్‌పి యాదవ్, ఏఎంసి డైరెక్టర్ డాక్టర్ సయ్యద్ మక్బూల్ బాషాలు పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యేలు కెపి, అన్నాలు మాట్లాడుతూ శాంతికి, పవిత్రమైన ప్రేమకు, సహనానికి ప్రతీక రంజాన్ మాసమని అన్నారు.ఇస్లాం అనేది ఒక మతం కాదని, అది విశ్వ మానవాళి మనుగడకు అవసరమైన ఒక స్వచ్ఛమైన జీవన విధానం అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎదుటివారిని ప్రేమిస్తూ ఒకరికొకరు సహాయ సహకారాలు అందిం చుకుంటూ సమాజంలో ఐక్యంగా మెలగాలని వారు ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే అన్నాను కలిసిన నవ్యాంధ్ర టూవీలర్ మెకానిక్ సభ్యులు



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన నవ్యాం ధ్ర టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మార్కాపురం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అ న్నా రాంబాబుని మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవా రం మార్కాపురంలోని జవహర్ నగర్‌లోని ఎమ్మెల్యే అన్నా నివాసంలో మెకానిక్ సభ్యులు ఎమ్మెల్యే అన్నాను కలిసి ఘనంగా సన్మానించి తమ సంపూర్ణ మద్దతు తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి ఎమ్మెల్యే అన్నా విజ యానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మార్కాపురం నవ్యాంధ్ర టూవీలర్ మెకానిక్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పోలీస్ కవాతు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూ స్: త్వరలో జరగనున్న సార్వ త్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశా ంత ఎన్నికలే లక్ష్యం గా పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్న ట్లు చందోలు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. పిట్టలవాని పాలెం మండల పరిధిలోని సం గుపాలెం, కోడూరు, మంతెన వారిపాలెం, పీవీ పాలెం గ్రామాలలో ఎస్సై అనిల్ కుమార్ నేతృత్వంలో రక్షణ దళాలతో కలిసి సైనిక కవాతు నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగిం చుకోవాలని సూచించారు.మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలియజేశారు.

## ముస్లింలను ఆత్మీయంగా పలకరించిన కందుల



మార్కాపురం, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లిం సోదరులను శుక్రవారం మార్కాపురం పట్టణంలో 21 వార్డులో ఇస్లాంపేట మసీదు వద్ద మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆత్మీయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గడపగడపకు సూపర్ సిక్స్ పథకాలను చేర్చాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఇటీవల మహానాడులో చంద్ర బాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని కొండపి నియోజకవర్గ శాసనస భ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి కోరారు. మండలంలోని కొత్తపాలెం గ్రామంలో ఆయన శుక్రవారం బూత్ ఇన్చార్జిలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థులు గెలవడం తథ్యమన్నారు. అస్తవ్యస్తమైన పరిపాలనను గాడిలో తేవాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. టిడిపి కూటమి అధికారంలోకి రాగానే మహ శక్తి పథకం ద్వారా ఆడబిడ్డ నిధి కింద 18 నుంచి 59 అలా వరకు ఇంట్లో ఎంతమంది మహిళలు ఉన్నా ఒక్కొక్కరికి నెలకు రూ.1500లు చెల్లిస్తామన్నారు. తల్లికి వందనం పేరిట ఎంతమంది చదువుకునే పిల్లలు ఉన్నా వారికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు చెల్లించడం జరుగుతుందన్నారు. దీపం పథకం ద్వారా ప్రతి ఇంటికి ఉచితంగా మూడు సిలిం డర్లు అందించడంతోపాటు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా



ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు యువగళం నిధి ద్వారా ఉద్యోగం వచ్చేవరకు నెలకి మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి అందించడం జరుగుతుంద న్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక రాష్ట్ర వ్యాప్తంగా బీసీలపై దాడులు పెరిగాయని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకువచ్చి అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కామాక్షయ్య, బ్రహ్మయ్యతో పాటు బూత్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

## టీడీపీకి ఓటు వేసి రాష్ట్రాన్ని కాపాడండి: పువ్వాడి వెంకటేశ్వర్లు

పామూరు, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి రాష్ట్రాన్ని కాపాడుకో వాలని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపుమేరకు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శు క్రవారం మండలంలోని తిరగలదిన్నె గ్రామంలో బాబు ఘరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్రం రావణ కాష్టంగా మారిందన్నారు. వైసిపి ఆటవిక రాజ్యానికి చమర గీతం పాడేందుకు సమయం ఆసన్నమైందన్నారు. నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే ఎమ్మెల్యేగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే విజన్ కలిగిన నేత నారా చంద్రబాబు నాయ



డును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి యూనిట్ ఇన్చార్జి ఆవుల రమణమ్మ, మల్లె బోయిన బాల బ్రహ్మయ్య,మాజీ ఎంపీపీ గుంటుపల్లి దశరథ రామయ్య, సయ్యద్ అమీర్ బాబు, ఆరెకొండ హరిప్రసాద్, యారవ ప్రసాద్ రెడ్డి, గుంటుపల్లి శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగళూరు), దేవరపు మాల్యాద్రి, మల్లెబోయిన గురు బ్రహ్మం యాదవ్, మల్లెబోయిన రాజా, నాగవేణి, ఆవుల సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ



కొండపి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీకి ఓటేసి గెలిపించాలని ఒంగోలు పార్లమెంట్ యువత కార్యదర్శి దేపూరి మస్తాన్ పలువురు ఓటర్లకు వివరించారు. శుక్రవారం మస్తాన్ పార్టీ యువతతో కలిసి కొండపి పట్టణంలోని పలు ప్రాంతాల్లోని ఓటర్లకు బాబు ష్యూరిటీ, భవిష్యత్ గ్యారంటీ కార్డులను పంచి పెట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ తీరు పై విమర్శలు కురిపించారు. రాబోయే ఎన్నికలలో తెదేపాకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యితే అమలు అయ్యే 6 సంక్షేమ పథకాలు వివరించారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్స్, మహిళ్లకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం వంటివి తెలియజేశారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం అని రాబోయే ఎన్నికలో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఆయన వెంట పలువురు యువత ఉన్నారు.

## కరేడులో ఆరోగ్య సురక్ష

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహి ంచారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎన్.విజయ, ఈ.ఓ.ఆర్డి ఎల్.చెంచమ్మ, వైద్యా ధికారులు కె.శ్రీనివాసులు, సుస్మిత, రత్న ప్రదీ ప్, రత్నజ్యోతి, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఓటర్లకు అవగాహన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల లోని కొర్రపోలు గ్రామ పంచాయతీ నందు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటర్లకు అవగాహన కార్యక్రమం శుక్రవా రం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమం స్థానిక రామాలయ పరిస రాలలో ఎన్ఆర్ఈజీఎస్ సాంకేతిక సహా యకుడు లాల్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటరు తమ ఓటును తప్పనిసరిగా వినియోగించుకో వాలని అదేవిధంగా ఎటువంటి ప్రలోభా లకు లొంగకుండా తమ ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు తప్పనిసరి గా తమ ఓటును నమోదు చేసుకొని ఎన్నికలలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

**వెలిగండ్లలో ...**



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఓటు హక్కు వినియోగంపై నూతనంగా పొందిన ఓట ర్లకు అవగాహన కార్యక్రమం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం అధికారులు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామచంద్ర రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటుకు చాలా ప్రాధాన్యత ఉం దని ఓటు హక్కును యువత వినియో గించుకోవాలని సూచించారు ఓటు హక్కు ఈవీఎం వి.వి అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ ఏపీవో శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటు ఊపిరి లాంటిది అన్నారు. ఓటు హక్కు కలిగి ఉండటం పౌరుల ప్రథమ బాధ్యత అని పేర్కొ న్నారు. అనంతరం ఓటు హక్కు విని యోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిఏలు మనోహర్, ఆది నారాయణ, రాజు, శేషయ్య పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు

**:తర్లుపాడు ఎస్ఐ వేముల సుధాకర్**

తర్లుపాడు, మేజర్‌న్యూస్: ప్రస్తుతం నేటి నుండి ఐపిఎల్ క్రికెట్ ప్రారంభం అవుతున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఐపిఎల్ సందర్భంగా పలువురు బెట్టింగ్ రాజాలు బెట్టింగ్ నిర్వహిస్తారని ముందస్తుగా ప్రకాశం జిల్లా తర్లుపాడు మండల ఎస్ ఐ వేముల సుధాకర్ స్పందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బెట్టింగ్ పాల్పడిన వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని .అదేకాక బెట్టింగ్ నిర్వహిస్తారని అనుమానిత ప్రాంతాలలో కూడా పోలీస్ నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు.అలానే యువత క్రికెట్ బెట్టింగ్ మాయలో పడవద్దని కోరారు.బెట్టింగ్ కూడా అత్యంత ప్రమాదకరం వినోదం కొరకు ఆడే ఆటను వినోదముగానే చూడాలనీ, అంతే కాని ఇలాంటి వాటిలో ఇరుక్కొని యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. క్రికెట్ బెట్టింగ్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన అధికారులు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన వాహనాల తనిఖీ చెక్ పోస్ట్‌ను అధికారులు



పరిశీలించారు. మండల కేంద్రమైన నాగులుప్పలపాడులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చెక్ పోస్టు ప్రక్కన 216 జాతీయ రహదారిపై ఏర్పాటుచేసిన ఎన్నికల తనిఖీ చెక్ పోస్టును శుక్రవారం తహసిల్దార్ అద్దేటి శ్రీనివాసరావు, ఎంపీడీవో మహాలక్ష్మి, ఎస్సై బ్రహ్మనాయుడు పరిశీలించారు. జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని తహసిల్దార్ శ్రీనివాసరావు సూచించారు. పారదర్శకంగా తనిఖీలు చేపట్టాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ ఐ ప్రమోద్, రెవెన్యూ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# నీటిపొదుపు మనందరీ బాధ్యత

చీరాల, మేజర్‌న్యూస్: నీటిని పొదుపు చేయడం మనందరీ బాధ్యత అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ మురళీకృష్ణ సూచించారు. స్థానిక వైఏ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళబూశాలలో శుక్రవారం ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా




అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ మురళి మాట్లాడుతూ నీటిని పొదుపుగా వాడుకుని భావి తరాల వారికి జలవనరులను అందిచాల్సిన బాధ్యత మనందరీపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జాన్‌రాజ్, అధ్యాపకులు చిన్నారావు, రామరాజు, బంగారురాజు తదితర అధ్యాపకులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజల్లో ఎంఎం కొండయ్య

చీరాల, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి ఎంఎం కొండయ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. స్థానిక హరి ప్రసాద్‌నగర్‌లో వేంచేసి ఉన్న శ్రీపేరాల పోలేరమ్మ తల్లి దేవస్థానంలో శుక్రవారం ఎంఎం కొండయ్య నియోజకవర్గ యువనేత ఎం గౌరీ అమర్నాధ్‌తో ఇతర టిడిపి నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు పోలేరమ్మ తల్లికి ఎంఎం కొండయ్య గోత్ర నామాల పేరిట ప్రత్యేక పూజలు చేసి, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అత్యధిక మెజార్టీతో గెలుపొంది ఎంఎం కొండయ్య ఎమ్మెల్యే కావాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు



# బిజెపి కుటిల నీతికి ప్రజలే బుద్ధి చెబుతారు

మార్కాపురం, మేజర్ న్యూస్. బిజెపి కుటిల నీతికి ప్రజలే బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, బిజెపి ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోడీ నియంతల పాలిస్తూ రాజ్యాంగాన్ని కాలరాస్తూ ప్రజాస్వామ్యానికే తూట్లు పొడుస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి.సుదర్శన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అక్రమ అరెస్టును నిరసిస్తూ శుక్రవారం కోర్టు సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ రాజకీయ కుట్రలో భాగంగా అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారని, అరవింద్ కేజ్రీవాల్‌ను, ఆమ్ ఆద్మీ పార్టీని చూసి బి.జె.పి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భయపడుతున్నారని అన్నారు. గత రెండు సంవత్సరముల నుండి ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులను ఎన్నికల సమయంలోనే అరెస్టు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇటీవల కాలంలో




ఎలక్టోరల్ బాండ్ల ద్వారా అక్రమాలకు పాల్పడిన బి.జె.పి. ప్రభుత్వ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి, దాని నుండి ప్రజలను మరల్చడానికి ఈ అరెస్టు జరిగిందని అన్నారు. ఢిల్లీ ప్రజలకు సుపరిపాలనను అందిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడిన ముఖ్యమంత్రిని అరెస్టు చేసి ఏమి సాధించలేరని ఎద్దేవ చేశారు. గత రెండు మాసముల క్రిందట చండీగఢ్ మేయర్ ఎన్నికలలో అక్రమాలకు పాల్పడిన బిజెపి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు బుద్ధి చెప్పిందని అయిన బిజెపి ప్రభుత్వానికి బుద్ధి రాలేదని అన్నారు. బిజెపి ప్రభుత్వం పరిపాలిస్తున్న గత పది సంవత్సరాల కాలం నుండి వివిధ రాష్ట్రాలలో ప్రజా ప్రభుత్వాలను క్రూలదోసి అక్రమంగా బిజెపి పాలిస్తుందని దానికి ఇక కాలం చెల్లిందని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో దేశవ్యాప్తంగా బిజెపి కుటిల బుద్ధికి ప్రజలు చెంపపెట్టు తీర్పును ఇవ్వనున్నారని అన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన అరవింద్ కేజ్రీవాల్‌ను విడుదల చేయాలని లేకపోతే దేశవ్యాప్త ఉద్యమం చేపడతామని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు నల్లూరి రమణ, వేశపోగు శేఖర్, వి.రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లవేళలా అందుబాటులో ఉంటా... నన్ను ఆశీర్వదించండి

## సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి గా మీ అన్నా రాంబాబును, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డిని గెలిపించండి







మార్కాపురం, మేజర్ న్యూస్: ప్రజా సేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చానని, మార్కాపురం నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించమని మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సిపి అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. శుక్రవారం మార్కాపురం పట్టణంలోని 27వ వార్డులోని కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి ప్రచార కార్యక్రమం ప్రారంభించి ఎల్ఐసి ఆఫీస్ ఏరియా లోని పలు వీధుల్లో ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించి రేపు జరగబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలని అభ్యర్థించారు. మార్కాపురం అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న మీ అన్నా రాంబాబును, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించి గెలిపించాలన్నారు. ముందుగా వైసీపీ నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఎమ్మెల్యే అన్నాను ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ నవరత్నాల హామీలను 100 శాతం నెరవేర్చిన సీఎం జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలు పెద్ద సంఖ్యలో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అన్నా కోరారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి వైఎస్ జగనన్న ను సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు.

టీడీపీ నేతలు ఎల్లోమీడియా చేసే అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మకుండా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వేయించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో పలువురు వైసీపీ ముఖ్య నాయకులు,వైసీపీ ప్రజా ప్రతినిధులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీ లు, ఎంపిటీసీ సభ్యులు, సర్పంచ్ లు, కో - ఆప్షన్ సభ్యులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏఎంసి వైస్ చైర్మన్లు , డైరెక్టర్ లు, మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు,కో-ఆప్షన్ మెంబర్లు,పలు కార్పొరేషన్ డైరెక్టర్లు,సభ్యులు,రాష్ట్ర,జిల్లా కమిటీ సభ్యులు,మండల పార్టీ కన్వీనర్ లు,కమిటీ సభ్యులు,పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు,జేసీస్ ఇంచార్జి లు, సచివాలయ కన్వీనర్ లు,సోషల్ మీడియా సభ్యులు,గృహ సారదులు,వైసీపీ కుటుంబ సభ్యులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్త జంటకు కరణం బలరాం ఆశీర్వచనాలు

చీరాల, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి వివాహ బంధంతో ఒక్కటైన నూతన వధూవరులను ఆశీర్వదించారు. స్థానిక శ్రీషిర్డి సాయిబాబా కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన తలపనేని కృష్ణ కుమారుడు వివాహ వేడుకకు కరణం బలరాం ముఖ్య అతిధిగా హాజరయ్యారు.



ఈ సందర్భంగా నూతన వధూ వరులైన అశోక్‌బాబు, గాయత్రీలకు అక్షింతలు వేసి, తన అమూల్యమైన ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గవిని శ్రీనివాసరావు, కీర్తి వెంకటరావు, బత్తుల అనిల్, గొట్టిపాటి ఎబినేజర్, చిలుకోటి శ్రీనివాసరావు, బోయిన రాఘవ, వాసిమల్ల వాసు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జాలమ్మ గుడిలో కరణం వెంకటేష్‌బాబు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ ఎమ్మెల్యే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి కరణం వెంకటేష్‌బాబు జాలమ్మ అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు చేయించారు. స్థానిక 23వ వార్డులో ఉన్న జ్వాలాముఖి(జాలమ్మ) అమ్మవారి



దేవాలయంలో శుక్రవారం కరణం వెంకటేష్‌బాబు సందర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు కరణం వెంకటేష్‌భాబు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించి ఎమ్మెల్యే కావాలని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కోండ్రు బాబ్జి, ఆసాది అంకాలరెడి బొనిగల జైసన్‌బాబు, సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, బ్రహ్మరెడ్డి, వెంకారెడ్డి, చెంచురెడ్డి, మోహన్‌రావు, గ్రంధి స్వాములు, నాగరాజు, బక్క అద్దంకి రెడ్డి, బక్క శివప్రసాద్‌రెడ్డి, కోడూరి ప్రసాద్ రెడ్డి, వేటగిరి శేఖర్‌రెడ్డి, షేక్ సుభాని తదితర వైసీపీ నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి సింగరకొండ 69వ వార్షిక తిరుణాళ్ల ప్రారంభం

అద్దంకి, మేజర్ న్యూస్: దక్షిణ భారతదేశంలోనే అత్యంత మహిమాన్విత క్షేత్రంగా సింగరకొండ విరాజిల్లుచున్నది. కొండపై కొలువైన లక్ష్మీనరసింహస్వామి దిగువున దక్షిణాముకంగా స్వయంభుగా వెలసిన ప్రసన్నాంజనేయ స్వామి సింగరకొండ యొక్క ప్రత్యేకతలు. సెంటు భూమి లేకున్నపటికీ భక్తులు అందించే కానుకలు దుకాణాలతో ఏటా నాలుగు కోట్లకు పైగా ఆదాయం కలిగిన ప్రసన్నాంజనేయ స్వామి విశేష ప్రాచుర్యం పొందాడు. పిలిచిన పలికే దైవంగా భక్తుల పాలిట కల్పవృక్షంగా భక్తుల మనోభీష్టములు నెరవేరుస్తూ భక్తులచే ప్రసన్నాంజనేయ స్వామి పూజలు అందు కొనుచున్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాధిపతిగా, ప్రసన్నాంజనేయ స్వామి క్షేత్ర పాలకుడిగా పూజలందుకుంటూ ఉభయ దేవతాక్షేత్రంగా సింగరకొండ క్షేత్రం విరాజిల్లుచున్నది. ప్రతి ఏటా పాల్గొన శుద్ధ పౌర్ణమి నాడు మూడు రోజులు పాటు వార్షికోత్సవాలు నిర్వహిస్తుంటారు. ఈ ఏడాది 69వ వార్షిక తిరుణాల బ్రహ్మోత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఆలయాల అధికారులు సిద్ధం చేశారు.









**ధ్వజారోహణతో ఉత్సవాలు ప్రారంభం....**

మూడు రోజుల పాటు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలలో మొదటి రోజు శనివారం ఉదయం 8:15 గంటలకు ధ్వజస్తంభ నిర్మాణ దాత మేదరమెట్ల శంకరా రెడ్డి చే జీవ ధ్వజ పూజ, ఉష్ణ పతాక పూజ, ధ్వజారోహణ కార్యక్రమాలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. సాయంత్రం 6 గంటలకు గుంటూరు కు చెందిన రంగనాయకి ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి వైభవం ప్రవచనం, ఏడు గంటలకు తోలుబొమ్మలాట కోలాట ప్రదర్శన అనంతరం స్వామివారికి గజవాహన సేవతో ఉత్సవాలు పూర్తిస్థాయిలో ప్రారంభం కానున్నాయి.ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ సహాయ కమిషనర్ సుభద్ర, లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఈవో కోటిరెడ్డి ఆధ్వర్యంలో రెండు ఆలయాలలో ఒకేసారి పతాకావిష్కరణ కార్యక్రమాలు జరగనున్నాయి.

**25న ప్రధాన తిరుణాళ్ళ మహోత్సవం...**

25వ తేదీ సోమవారం జరిగే భారీ తిరునాళ్లకు రాష్ట్రంలోనీ పలు జిల్లాల నుంచి భక్తులు లక్షలాది మంది తరలిరానున్నారు. బాపట్ల, ప్రకాశం, పల్నాడు, గుంటూరు, కృష్ణ, నెల్లూరు జిల్లాల నుంచి సుమారు మూడు లక్షల మంది వరకు భక్తులు హాజరవుతారని అధికారులు అంచనాలు వేస్తున్నారు. ఉత్సవాలలో రెండవ రోజైన 24వ తేదీ ఆదివారం ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, బిందె తీర్థం, విశేష అభిషేకము జరగనున్నాయి. రాత్రి 7 గంటలకు దేవ నర్తకి పూర్తి నాటకం, కోలాట ప్రదర్శన అనంతరం స్వామి వారికి ఉష్ట్ర వాహన సేవ కార్యక్రమాలు జరగనున్నాయి. 25వ తేదీన జరగనున్న ప్రధాన తిరుణాళ్ళ కు దేవాదాయ శాఖ అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రెండు విడతలుగా జరిగిన సమన్వయ కమిటీ సమావేశాలలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు చేపట్టే కార్యక్రమాలను వివరించారు.

**అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి...**

ప్రసన్నాంజనేయ స్వామి లక్ష్మీ నరసింహ స్వామి వార్ల 69వ వార్షిక తిరుణాళ్లకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం వాటిల్లకుండా అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం సహాయ కమిషనర్ సుభద్ర తెలిపారు. ప్రధాన తిరుణాళ్ళ జరిగే 25వ తేదీ సోమవారం నాడు స్వామివారిని దర్శించుకునే భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశామన్నారు. క్యూలైన్లోని భక్తులకు మంచినీరు మజ్జిగ అందించేందుకు అవసరమైన సిబ్బందిని నియమించామని తెలిపారు. స్వామివారిని దర్శించుకునేందుకు లక్షల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను సమన్వయం చేస్తున్నామన్నారు. అదేవిధంగా కొండపైనున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనం చేసుకునేందుకు వచ్చే భక్తులకు ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నుంచి కొండపైకి రెండు ఉచిత బస్సులను ఏర్పాటు చేసినట్లు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఈవో కోటిరెడ్డి తెలిపారు.

## వైసీపీని వీడిన మాజీ సర్పంచ్, నాయకులు

### - ముత్తుముల సమక్షంలో 60 కుటుంబాలు చేరిక

అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండలంలో తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. శుక్రవారం ఉదయం గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో అర్ధవీడు మండలం, పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ చేగిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 60 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టిడిపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో అర్ధవీడు మండలంలో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అశోక్ రెడ్డికి అత్యధిక మెజార్టీ తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన ముఖ్య నాయకులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## గుర్రం అల్లూరయ్యకు ముత్తుముల ఘన నివాళి

కొమరోలు, మేజర్‌న్యూస్: పట్టణంలోని మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గుర్రం అల్లూరయ్య అకాల మృతికి చింతిస్తూ, గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. వారితో పాటు మండల టీడీపీ నాయకులు కూడా నివాళు లు అర్పించారు.



## రాష్ట్రాన్ని డ్రగ్స్, గంజాయాంధ్రప్రదేశ్‌గా మార్చిన జగన్

### - వైకాపా హయాంలో మహిళలపై పెరుగుతున్న దాడులు

### - యువత భవిష్యత్తును దెబ్బ తీయవద్దు - గరికపాటి

దర్శి, మేజర్‌న్యూస్: వైసీపీ పాలనలో అవినీతి, డ్రగ్ కల్చర్ పెరిగిపోయిందని దర్శి జన సేన నాయకులు గరికపాటి వెంకట్ ఆరోపించారు. రాష్ట్ర పోలీసు శాఖ నిద్ర పోతోందని, ఢిల్లీ నుంచి వచ్చిన అధికారులు అసలు విషయాన్ని బయటపెట్టారని విమర్శించారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోందని, డ్రగ్స్ కల్చర్ విచ్చలవిడిగా మారిందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం విచ్చలవిడిగా కొనసాగుతోందని, మద్యం ఏరులై పారుతోందని ఆరోపించారు. మహిళలపై నేరాలు, దాడులు పెరుగుతున్నాయని ఆరోపించారు. వాటివల్లే మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోయాయని, మిస్సింగ్ కేసులు ఎక్కువ అవుతున్నాయన్నారు. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌ను 'డ్రగ్, గంజాప్రదేశ్'గా మార్చిన ఘనత జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వానిదేనన్నారు. రాష్ట్రంలో మూడు రాజధానుల మాటేమో కానీ మూడు ప్రాంతాలను డ్రగ్స్, గంజా, మద్యం రాజధానులుగా మార్చే విధంగా జగన్ పాలన ఉందన్నారు. గతంలో విజయవాడ అడ్రస్‌తో వేల కోట్ల విలువైన డ్రగ్స్ వస్తే, నేడు వైజాగ్ పోర్టుకి నేరుగా లక్షల కోట్ల విలువైన డ్రగ్స్ తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రగ్స్ కంటైనర్ తెరవకుండా వత్తిడి చేసిన నాయకులు, అధికారులపైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో యువత భవిష్యత్తు దెబ్బతీసే అరాచకాలకు అంతు లేకుండా పోయిందని విమర్శలు గుప్పించారు.



## వివాహ వేడుకలో బూచేపల్లి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వేముల గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమానికి దర్శి వైకాపా అభ్యర్థి బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ఆ గ్రామా నికి చెందిన గజ్జెల తిరుపతి రెడ్డి కుమార్తె వివాహ కార్యక్ర మంకు హాజరు అయ్యారు. అనంతరం బూచేపల్లిని వేముల వైకాపా నాయకులు సన్మానించారు. నాయకులతో గ్రామంలోని పార్టీ పరిస్థితులు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వైకాపా నాయకులు పాల్గొన్నారు.



## నరసరావుపేట తెదేపా అభ్యర్థి అరవిందబాబు కి అభినందనలు

అద్దంకి, మేజర్ న్యూస్: నరసరావుపేట తెదేపా అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబును అద్దంకి నియోజకవర్గ తెదేపా నేతలు కలసి అభినందనలు తెలిపారు. బాపట్ల జిల్లా తెదేపా వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ సీ హెచ్ ఫణీంద్ర బాబు ఆధ్వర్యంలో పలువురు బీ సీ నేతలు నరసరావుపేట లోని అరవిందబాబు నివాసం వద్ద శుక్రవారం కలసి అభినందనలు తెలిపారు.అభినందనలు తెలిపిన వారిలో ఫణీంద్ర బాబు తో పాటు అద్దంకి పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు యర్రాకుల రామాంజ౹ేయులు, మండల బీసీ సెల్ అధ్యక్షులు బండారు రాఘవరావు,గుంజి శ్రీనివాసరావు,తెదేపా నాయకులు మాదాల సురేష్, గొట్టిపాటి చౌదరి బాబు తదితరులు ఉన్నారు.



## శాంతియుతంగా మెలగాలి: ఎస్ఐ కోటయ్య

పొదిలి రూరల్, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో అందరూ శాంతియుతంగా మెలగాలని ఎలా ఇటువంటి అవాంఛనీయ కార్య క్రమాలకు పాల్పడుద్దని ఎస్సై జి కోటయ్య శుక్రవారం సూచించారు.ఉప్పలపాడు, ఏలూరు, సల్లూరు గ్రామ పంచాయతీలను సందర్శించి ప్రజలకు వివిధ సూచనలు చేశారు. ఇరు పార్టీల వారితో మాట్లాడి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎవరు కూడా అల్లర్లకు పాల్పడదని హెచ్చరించారు. ఏమైనా సమస్యలు ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు.



## గిరిజనుల ఓటర్లకు అవగాహన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమీపంలో కోటిరెడ్డికుంట గిరిజనులకు ఓటర్స్ అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎన్.విజయ, మండల విద్యా శాఖాధికారులు ఏ.వి.వి. ప్రసాద్ రావు, పి.రమణయ్య, డిప్యూటీ తహశీల్దార్ రాము పాల్గొన్నారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ఓటు హక్కు ను వినియోగించటానికి ఎలాంటి భయానికి, ఒత్తిడిలకు గురి కాకూడదని తెలిపారు. మండల విద్యాశాఖాధికారి ప్రసాద్ రావు మాట్లాడుతూ ఓటు హక్కును కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ చేయాలని చెప్పారు. అనంతరం ప్రజాస్వామ్య పరిరక్షణ నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, బిఎల్వోలు పాల్గొన్నారు.



## సొంత గూటికి మాజీ ఎంపీటీసీ సుంకన్న

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొంగలవీడు మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోలా సుంకన్న సొంత గూటికి చేరుకున్నాడు. గురువారం రాత్రి వైసీపీలో చేరిన సుంకన్న తిరిగి శుక్రవారం ఉదయం గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు.



# కార్మిక వ్యతిరేక ఎన్‌డిఏ కూటమిని ఓడించండి

## - కార్మిక లోకానికి ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి పిలుపు






మార్కాపురం, మేజర్ న్యూస్: కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ఎన్ డి ఏ కూటమిని వచ్చే ఎన్నికల్లో ఘోరంగా ఓడించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. నియోజకవర్గ ఏఐటీయూసీ విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం ఉదయం నియోజకవర్గ సిపిఐ సెక్రెటరీ అందే నాసరయ్య అధ్యక్షతన స్థానిక పూల సుబ్బయ్య శాంతి భవన్ లో జరిగింది .ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రావులపల్లి మాట్లాడుతూ దేశ ప్రజలకు విశిష్టమైన సేవలను అందిస్తున్న రైల్వేలు, పౌర విమానయాన శాఖ, నౌకాశ్రయాలు, ఎల్ఐసి, హిందుస్థాన్ పెట్రోల్ కెమికల్స్, పోస్టల్ డిపార్ట్మెంట్, బిఎస్ఎన్ఎల్ తదితర లక్షల కోట్ల రూపాయలు విలువ చేసే జాతి సంపదను మోడీ ప్రభుత్వం నష్టాల బాట చూపుతూ కారు చౌకగా అంబానీ ఆధాని తదితర పారిశ్రామిక దిగ్గజాలకు దోచిపెడుతుందని తీవ్రంగా విమర్శించారు. జాతి సంపదను విచ్ఛిన్నం చేసే హక్కు ఈ మోడీ ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా మూసివేస్తూ వెళ్తున్నారని విమర్శించారు. దీని ఫలితంగా ఆయా పరిశ్రమల్లో పనిచేసే కోట్లాది మంది కార్మికులు ఉపాధి అవకాశాలు కోల్పోయి బజారున పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తానని పదేపదే చెప్పిన ఎన్ డి ఏ అధికార అనంతరం ఏ ఒక్క నిరుద్యోగికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వకపోగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను ఊడగొట్టే పరిస్థితికి తీసుకుని రావడం జరిగిందని విమర్శించారు.

రాష్ట్ర ప్రజల పోరాట ఫలితంగా నిర్మించుకున్న విశాఖ స్టీల్ ప్లాంటును కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందని విమర్శించారు. ముఖ్యంగా గత ఏడు దశాబ్దాల కాలంలో ఎన్నడూ లేని విధంగా కార్మిక హక్కులకు భంగం కలిగించే విధంగా మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలలో భారీ మార్పులు తీసుకొచ్చిందని, దీంతో కార్మికులకు ఉపాధి, ఉద్యోగ భద్రత కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో స్టీల్ ప్లాంట్, రామయ్య పట్నం, కృష్ణపట్నం పోర్టుల తో పాటు దేశ సంపదలైన బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, రైల్వేలు, పౌర విమానయాన తదితర సంస్థలను కాపాడుకోవడానికి పార్టీలకు, వర్గాలు రహితంగా పెద్ద ఎత్తున పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.అదే సందర్భంలో వచ్చే ఎన్నికల్లో మత సామరస్యాన్ని లౌకికవాదాన్ని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు, అలాగే ప్రభుత్వ రంగ సంస్థలను దక్కించుకునేందుకు వామ పక్ష పార్టీలు భాగస్వామిగా ఉన్న ఇండియా కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ కార్మికులకు ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత పారిశ్రామిక రంగం పూర్తిగా సంక్షోభంలోకి కురుకుపోయిందని, దీని ఫలితంగా అవి మూతపడడంతో అందులో పని చేస్తున్న లక్షలాది మంది కార్మికులు దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఐదు సంవత్సరాల కాలంలో ఏ ఒక్క నూతన పరిశ్రమ రాకపోగా ఉన్న పరిశ్రమలు ఒక్కొక్కటిగా ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్తున్నాయని అయన ఆందోళన వ్యక్తం చేశారు. సభకు అధ్యక్షత వహించిన నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో కార్మికులు,సామాన్య ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

అన్ని రకాల ధరలను తగ్గిస్తామని చెప్పిన జగన్ అధికారం అనంతరం ఆకాశాన్నంటే విధంగా నిత్యావసర వస్తువుల ధరలతో పాటు ఇసుక, సిమెంటు గణనీయంగా పెరిగిపోయాయని ఆందోళన చేశారు. రాష్ట్రంలో ఇసుక, మద్యం మాఫియా నడుస్తుందని విమర్శించారు. పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి అయిన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేయడం అత్యంత దారుణమని విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామ బాధితులకు నష్టపరిహారం అందించకుండా జాతికి ఏలా అంకితం చేస్తారని అందే నాసరయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ఆహుతులను జిల్లా ఎఐటియుసి సెక్రెటరీ ఎస్.కె కాసిం ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏఐటియుసి అధ్యక్షులు ఏలూరి వెంకటరెడ్డి, పట్టణ సిపిఐ కార్యదర్శి చిత్తారి పెద్దన్న, ఏఐటీయూసీ నాయకులు డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### - పట్టణ ఎస్సై అబ్దుల్ రెహమాన్

మార్కాపురం, మేజర్ న్యూస్: ప్రస్తుతం గురువారం నుండి ఐపిఎల్ క్రికెట్ ప్రారంభం అవుతున్న విషయం అందరికీ తెలిసిందే.అయితే ఐపిఎల్ సందర్భంగా పలువురు బెట్టింగ్ రాజాలు బెట్టింగ్ నిర్వహిస్తారని ముందస్తుగా ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణ ఎస్సై అబ్దుల్ రెహమాన్ స్పందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బెట్టింగ్ నిర్వహిస్తూ పట్టుబడిన వారెవరైనా ఉంటే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. అంతేకాకుండా బెట్టింగ్ నిర్వహిస్తారని అనుమానిత ప్రాంతాలలో కూడా పోలీస్ నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు.అలానే యువత క్రికెట్ బెట్టింగ్ మాయలో పడవద్దని కోరారు.బెట్టింగ్ కూడా అత్యంత ప్రమాదకర జూదం లాంటిదని, ఇలాంటి బెట్టింగ్ చేసినా, ప్రేరేపించినా తీవ్ర నేరంగా పరిగణిస్తామని అన్నారు. వినోదం కొరకు ఆడే ఆటను వినోదము గానే చూడాలనీ, కాని ఇలాంటి వాటిలో ఇరుక్కొని యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. క్రికెట్ బెట్టింగ్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## 706 పొగాకు బేళ్లకు విక్రయాలు

సంతనూతలపాడు, మేజర్ న్యూస్: మండలంలోని పాలకేంద్రం పరిధిలోని ఒంగోలు ఒకటవ పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం జరిగిన వేలంలో 706 పొగాకు బేళ్ళకు విక్రయాలు జరిగినవి. చీమకుర్తి క్లస్టర్ పరిధిలోని 846 పొగాకు బేళ్లను వేలానికి అనుమతించారు. వీటిలో వివిధ కారణాలచే 140 పొగాకు బేళ్లను తిరస్కరించారు. పొగాకు కిలో ఒక్కింటికి అత్యధిక ధర రూ 332 అత్యల్ప ధర రూ 220 సదాసరి ధర రూ 28.81 పైసలు లభించాయి. వేలంలో 24 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. వేలాన్ని నిర్వహణ అధికారి ఎం. రవికాంత్ పర్యవేక్షించారు.

## మహాలక్ష్మమ్మ చెట్టుకు కరణం వెంకటేష్ పూజలు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు శ్రీమహాలక్ష్మమ్మ అమ్మవారి చెట్టు వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిం చారు. స్థాని ముత్యాలపేటలో వేంచేసి ఉన్న శ్రీమహాలక్ష్మ్మ చెట్టు వద్ద శుక్రవారం కరణం వెంకటేష్ బాబు నాయకులతో కలిసి ప్రత్యేక పూజా కార క్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు కరణం వెంకటేష్ బాబు గోత్ర నామాల పేరిట ప్రత్యేక పూజా కార్యక్రమాలన నిర్వహించి, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించి, ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో పాలన చేపట్టాలని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో బొనిగల జైసన్‌బాబు, కోండ్రు బాబ్జి, తోకల అనిల్, గోలి స్వాతి, కీర్తి వెంకటరావు, బత్తుల అనిల్, చీమకుర్తి బాలకృష్ణ, గోలి జగదీష్, గోలి గంగా ధర్, సల్లూరి సత్యానందం, చిలుకోటి శ్రీనివాసరావు, మామిడాల సుబ్బారావు, వాసిమల్ల వాసు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, కరణం అభిమానులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్లకు సీఐ అనుమతి స్టిక్కర్లు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: సీఐ పి శేషగిరిరావు ఆటో డ్రైవర్లకు అనుమతి స్టిక్కర్లు మరియు గుర్తింపు కార్డులను అందజేశారు. స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం సీఐ శేషగిరిరావు ఆటో డ్రైవర్లకు సమావేశం



ఏర్పాటు చేసి అనుమతి స్టిక్కర్లతో పాటు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ శేషగిరిరావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు అందరూ ఏకరూప దుస్తులు ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై శాఖ పరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, హోంగార్డులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న జనసేన పార్టీ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్



మార్కాపురం, మేజర్ న్యూస్: ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం సిఫానీ బజార్ నందు సున్నం వారి వివాహ మహోత్స వానికి ముఖ్య అతిథిగా విచ్చేసి వధూ, వరులను ఆశీర్వదించిన జనసేన పార్టీ మార్కా పురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ . ఈ వివాహ శుభకార్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, పిన్నెబోయిన శ్రీనివాసులు, ఇ.పిచ్చయ్య, ఇ.శ్రీను, ఇ.శివక్రిష్ణ, ఈర్ణపాటి సుబ్బారావు మరియు ఇమ్మడి కాశీనాథ్ గారి మిత్రమండలి పాల్గొన్నారు.

## వృద్ధులకు రోటరీ క్లబ్ అన్నదానం

చీరాల, మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల సేవా కార్యక్రమాలలో భాగంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక దేశాయి పేట, నీలకంఠాపురంలోని సత్రం మల్లేశ్వరరావుల వృద్ధాశ్రమాలలో శుక్రవారం రోటరీ క్లబ్ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవలు దేశ దేశాలలో విస్తృతం కావించ బడుతూ పలువురి మన్ననలను అందుకోవడం ఆనందధాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, జీవై ప్రసాద్, దోగుపర్తి వెంకట సురేష్, మల్లెశ్వర రావు, గుత్తి విశ్వేశ్వరరావు తదితర రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## ముత్తుముల సమక్షంలో 50 బీసీ కుటుంబాలు టిడిపిలో చేరిక



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారి సమక్షంలో బేస్తవారిపేట మండలం, జేసి అగ్రహారం గ్రామానికి చెందిన ఏషబోయిన వెంకట రాముడు, గుండు వీరాంజనేయులు, దొంతర రాజశేఖర్ ల ఆధ్వర్యంలో గ్రామంలోని 50 బీసీ ముదిరాజ్ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టిడిపి కండువా కప్పి వారిని అశోక్ రెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు రాబోయే ఎన్నికల్లో బీసీలంతా తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి నియోజకవర్గంలో పసుపు జెండా ఎగరేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీని వీడి టీడీపీలో చేరిన రమణయ్య, నాగరాజు, శ్రీకాంత్, మురళీ, మెట్టెల రాజయ్య, కట్ట వీరాంజనేయులు, కట్ట కాశీ, కోలా నారాయణ, సురేబోయిన వెంకట రమణ, వెంకటేశ్వర్లు, కిన్నెర రామకృష్ణ, శివ, గురువయ్య, వెంకటేశ్వర్లు, రాజయ్య, కాటంరాజు, రాజకృష్ణ, లక్ష్మయ్య, పల్నాటి ఆంజనేయులు, మేకల రంగ పవన్, గుండు నారాయణ, సూరబోయిన వెంకటేశ్వర్లు, బత్తుల మోహన్, కట్ట నాగార్జున, కర్ణం దుర్గా ప్రసాద్, వెంకటేష్, అన్నసముద్రం నరేంద్ర, మరియు మండల టీడీపీ అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి, చేగిరెడ్డి పోతిరెడ్డి, నర్రా వెంకటేశ్వర రెడ్డి, పెద్ద పోతిరెడ్డి, సూరబోయిన గురుచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# యువత భవితను చిదిమేస్తున్న జగన్ డ్రగ్ మాఫియా

## విశాఖ పోర్టులో దొరికిన డ్రగ్స్‌పై సమగ్ర విచారణ జరపాలి

### టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: టీడీపీ హయాంలో పెట్టుబడుల ఆకర్షణ లో నెం.1 స్థానంలో ఉన్న ఏపీని జగన్ రెడ్డి గంజాయి, డ్రగ్ రవాణాలో నెం.1 స్థానానికి చేర్చాడని ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షుడు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ పత్రికా ప్రకటన ద్వారా విమర్శించారు. ఈ సందర్భంగా నూకసాని మాట్లాడుతూ విశాఖను స్టేట్ క్యాపిటల్‌గా మారుస్తానని చెప్పిన జగన్.. డ్రగ్ క్యాపిటల్‌గా మార్చారు అని, దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు ఏపీలోనే దొరుకుతున్నాయి అని అన్నారు. వచ్చే ఎన్నికలలో గెలవడం కోసం ప్రభుత్వమే డ్రగ్స్ రప్పించదా అనే అనుమానాలు కలుగుతున్నాయని నూకసాని అన్నారు. విశాఖ పోర్టులో తనిఖీలకు వచ్చిన సిబిఐ, కష్టమ్స్ అధికారులను కంటైనర్ తెరవకుండా ఆపడానికి పోలీసులు ఎందుకు ప్రయత్నం చేశారని ఆయన ప్రశ్నించారు. డ్రగ్స్ సీజ్ చేయడానికి వెళ్లిన సమయంలో స్థానిక పోలీసులు తీవ్రంగా ప్రతిఘటించారని సీబీఐ అధికారులు తమ ఎఫ్ఐర్లో పేర్కొన్నారు. తాడేపల్లి ప్రమేయం లేకుండా సీబీఐ అధికారుల్ని స్థానిక పోలీసులు అడ్డుకోగలరా, బ్రెజిల్ నుంచి మత్తు పదార్థాలు దిగుమతి చేస్తున్నారని తెలిసే జగన్‌రెడ్డి తన అధికారులను పంపారా? అని ప్రశ్నించారు. కల్తీ మద్యం మాఫియాతో ఇన్నాళ్లు ప్రజల ఇళ్లు, ఒళ్లు, ప్రాణాలు నాశనం చేశారు. ఇప్పుడు గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని డ్రగ్స్ కేపిటల్‌గా మారుస్తున్నారని అన్నారు. విశాఖ తీరానికి చేరిన కంటైనర్ డ్రగ్స్‌ను చూస్తుంటే చిన్న విషయం కాదని, చేపల మేత తయారీలో వినియోగించే డ్రైఈస్ట్ పేరుతో దిగుమతి చేసుకున్న కంపెనీ వ్యవహారాలు వెనుక ఎవరున్నారు. దీనికి కారకులు ఎవ్వరో ఆ సంస్థకు యజమానులెవ్వరో బయటకు తీయాలని డాక్టర్ నూకసాని బాలాజీ డిమాండ్ చేశారు.

# అగ్రహారం వైసిపి నేతలు టిడిపి తీర్థం

## దామచర్ల సమక్షంలో 50 మంది చేరిక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని 16వ డివిజన్ నందు అగ్రహారానికి చెందిన వైసీపీ నాయకులు వీసం రవి కుమార్, ఇట్టా శ్రీను, జగన్నాథం నాని, ఇట్టా రాంబాబు, పరిసిపోగు సురేష్‌లకు టిడిపిలోకి చేరారు. శుక్రవారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ సమక్షంలో టీడీపీలోకి చేరారు. వారితో పాటు వారి కుటుంబ సభ్యులు, అనుచరులు 50 మందికి జనార్దన్ పార్టీ కండవాలు కప్పి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బండారు మదన్, డివిజన్ అధ్యక్షులు ఉంగరాల రవణయ్య, గోలగమూడి వెంకటేశ్వర్లు, రాపూరి శ్రీను, మాదాసు చంద్ర, కడియం ఏకాంబరం, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'సి-విజిల్' యాప్‌లో ఫిర్యాదులను పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్, ఎస్పీ సమన్వయంతో ఓటర్లను ప్రభావితం చేసే డబ్బు, వస్తువులను సీజ్ చేయాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఆదేశం**




ఒంగోలు, మేజర్‌న్యూస్: 'సి-విజిల్' యాప్ ద్వారా వస్తున్న ఫిర్యాదులు పరిష్కారమవుతున్న తీరును కలెక్టర్లు నిరంతరం వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సి.ఈ.ఓ) ముఖేష్ కుమార్ మీనా స్పష్టం చేశారు. ఎన్నికల సంబంధిత అంశాలపై శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్తో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ. ఆర్.శ్రీలత హాజరయ్యారు. ఓటర్లను ప్రభావితం చేసేలా వినియోగించే అవకాశం ఉన్న డబ్బు, ఇతర వస్తువులను సీజ్ చేసే విషయంలో ఎస్పీలతో కలెక్టర్లు సమన్వయం చేసుకోవాలని సి.ఈ.ఓ. పునరుద్ఘాటించారు. సెక్టార్ ఆఫీసర్లకు ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అధికారం అప్పగించడానికి తక్షణమే ప్రతి పాదనలు పంపాలని కలెక్టర్లను ఆయన ఆదేశించారు. ఎం.సి.సి. నివేదికలను సమగ్రంగా ప్రతి రోజూ ఉదయం తమ దృష్టికి తీసుకు రావాలని సి.ఈ.ఓ స్పష్టం చేశారు. పెండింగ్ క్లెయిమ్స్ను త్వరగా పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ జిల్లాలో ఫారం-6 దరఖాస్తులు 5,850 ఉన్నాయన్నారు. ఈ నెల 16వ తేదీ వరకు ఫారం-7 దరఖాస్తులు 884, ఫారం-8 దరఖాస్తులు 865 పెండింగ్లో ఉన్నట్లు చెప్పారు. వీటిని సత్వరమే పరిష్కరించ డానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

కాగా, సెక్టార్ ఆఫీసర్లకు ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అధికారాలు అప్పగించడానికి సంబంధించిన ప్రతిపాదనలను ఈవీడియో కాన్ఫరెన్స్ అనంతరం సి.ఈ.ఓ కార్యాలయానికి కలెక్టరేట్ నుంచి అధికారులు పంపించారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఒంగోలు గడ్డపై టిడిపి జెండా పాతాలి

**50 రోజులు సమన్వయంతో కసిగా పని చేయండి**

**9వ డివిజన్ నేతలకు దామచర్ల దిశా నిర్దేశం**




ఒంగోలు, మేజర్‌న్యూస్ : వచ్చే 50 రోజులు కసిగా పని చేయండి, ఒంగోలు గడ్డపై టిడిపి జెండాను పాతాలని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్య క్షులు దామచర్ల జనార్ధన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని 9వ డివిజన్ పరిధిలోని కొప్పోలు రోడ్డులో డివి జన్ కమిటీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. వచ్చే ప్రతీ రోజు మనకు ఎంతో కీలకమైయ్యిందన్నారు. చిన్న చిన్న విభేదాలు ఉంటే పక్కన పెట్టి సమన్వయంతో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో ఎంతో ప్రతిష్టాత్మకమైనవి అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ప్రజల సంక్షేమం కావాలని చంద్రన్న పరిపాలన రావాలన్నారు.ఐదేళ్ళపాలనలో ఒంగోలు అభివృద్ధి కుంటు పడిందన్నారు. మళ్లీ ఒంగోలును ప్రగతి పథంలో నడిపించు కోవాలంటే ఒంగోలు గడ్డపై టిడిపి జెండా పాతాలని దామచర్ల నేతలకు సూచించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, కఫిల్ భాష, డివిజన్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# కొండయ్య యాదవ్‌కు టికెట్ రావడంపై బిసి సోదరులు హర్షం



దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద దర్శి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మోడీ వెంకటేశ్వర ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని చీరాల తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కొండయ్య యాదవ్‌ను టిడిపి అధిష్టానం ప్రకటించడంతో మండలంలోని బీసీ సోదరులు బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకొని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి కోటేశ్వరరావు, విప్పర్ల లక్ష్మీ రావు, ఎగ్గోని ఎల్లారెడ్డి, మన్యం గాలయ్య, పోతిపోగు చెన్నయ్య, దుగ్గెంపూడి చెంచయ్య, తోట వెంకటేశ్వర్లు, కమ్మ వెంకటనారాయణ, దయ్యాల బాలకాసేయ శ్రీరాం, భాస్కర్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమన్వయంతో ముందుకు సాగండి

**టిడిపి గెలుపే లక్ష్యంగా పని చేయండి**

**8వ డివిజన్ కమిటీ నాయకులకు దామచర్ల దిశా నిర్దేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ :నేతలంతా సమన్వయంతో కలసి పని చేయండి, టిడిపి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జానార్ధన్ క్యాడర్‌కు సూచించారు.

శుక్రవారం ఉదయం ఒంగోలు నగరంలోని 8వ డివిజన్ పరిధిలోని కమ్మపాలెంలోని పార్టీ కార్యాలయం వద్ద డివిజన్ కమిటీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో క్యాడర్ ఎలా పని చేయాలనే అంశంపై దామచర్ల దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రవణయ్య, నేతలు మంత్రి శ్రీను, కొటారి నాగేశ్వరరావు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# వైకాపా కార్యకర్తల్లాగా వాలంటీర్లు



తర్లుపాడు, మేజర్‌న్యూస్:సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ నిబంధనలు ఉల్లంఘిస్తూ వాలంటీర్లే వైకాపా కార్యకర్తల్లా మారారు. నాయకులతో కలిసి ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. మండలంలోని తాడివారిపల్లి గ్రామంలో గురువారం రాత్రి గిద్దలూరు ఎమ్మెల్యే మరియు మార్కాపురం సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో అదే గ్రామానికి చెందిన వాలంటీర్లు ఆవుల మంద వెంకటేశ్వర్లు, జమ్మల బాబులు అచ్యుత్సాహంతో వైకాపా కార్యకర్తల్లా మారి పాల్గొన్నారు. వైకాపా నాయకులతో కలిసి చురుగ్గా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.పార్టీ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న వాలంటీర్లను విధుల నుంచి తొలగించినప్పటికీ వారు తీరు మాత్రం ఏమాత్రం మారడం లేదు.

దీనిపై అధికారులు ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## ఎన్నికల నియమావళిపై ప్రజలకు అవగాహన

### - సిఐ ఆవుల వెంకటేశ్వర్లు

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మండలంలోని తిప్పాయపాలెం గ్రామంలో మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు, రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు నాయక్, ప్రజలకు అవగాహన కల్పించారు.



ఈ సందర్భంగా సిఐ ఆవుల వెంకటేశ్వర్లు గ్రామంలోని ప్రజలతో మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో గ్రామంలో ఎటువంటి గొడవలు తగాదాలు లేకుండా ఎవరి ఓటు హక్కును వారు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎటువంటి తగాదాలు, సమస్యలు తలెత్తిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా బెట్టింగులకు పాల్పడితే వారికి జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో కలసి మెలసి ఎన్నికలు సజావుగా జరుపుకోవాలని సూచించారు. రూరల్ ఎస్సై వెంకటేశ్వర్ నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర పాలక సంస్థలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్, పర్మినెంట్, పిహెచ్ వర్కర్ల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం చేయమని ఏఐటీయూసీ నగర సమితి ఆధ్వర్యంలో కమీషనర్‌ని కలిసి వినతి పత్రం, అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి మున్సిపల్ కార్యాలయం ద్వారా పర్మినెంట్ కార్మికులకు అందవలసిన కొబ్బరినూనె, బట్టలు, కుట్టుకూలి, చెప్పులు, బూట్లు వంటివి ఇవ్వటం లేదని సరెండర్ లీవ్‌లు అమలు కావట్లేదని జిపిఎఫ్ అకౌంట్లు ఓపెన్ చేయాలని కోరగా కమిషనర్ సంబంధిత సానిటేషన్ సూపర్వైజర్ పిచ్చయ్యని, సంబంధిత గుమస్తాని పిలిచి కార్యాలయం ద్వారా పర్మినెంట్ కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని ఆదేశించారు. ఆప్కాస్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం 16 రోజుల సమ్మె సందర్భంగా ఇస్తానన్న సంక్రాంతి కానుక 1000 రూపాయలు, హెల్త్ అలవెన్స్ రూ.6వేలు, రూ.15వేలు వేతనం కలిపి రూ.21వేలు వేతనం, పెండింగ్లో ఉన్న వేతనాన్ని వెంటనే ఇవ్వాలని కమిషన్ వారిని కోరారు. సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కారం చేయమని చెప్పారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్‌డి సర్దార్, యూనియన్ అధ్యక్షులు పివిఆర్ చౌదరి, నాయకులు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే కఠిన చర్యలు

### - ఎంపీడీవో ఫణికుమార్ నాయక్

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఎంపీడీవో ఫణి కుమార్ నాయక్ తెలిపారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో మండలంలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వచ్చిన దగ్గర నుండి కౌంటింగ్ పూర్తై



ప్రభుత్వం ఏర్పరిచే వరకు ఇది అమలులో ఉంటుందన్నారు. ఎంపీడీవో నోడల్ ఆఫీసర్‌గా పర్యవేక్షణ చేస్తుంటారు అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ వీడియో సర్వ లెన్స్ టీం, ఎస్ఎస్‌టి మూడు బృందాలు పనిచేస్తుంటాయి అన్నారు. రాజకీయ పార్టీ నాయకులు ఉద్దేశపూర్వకంగా ఒకరు పై ఒకరు తప్పుడు ఫిర్యాదులు చేయకూడదని హెచ్చరించారు. ఫిర్యాదులు ఏమైనా ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావచ్చు అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఎన్నికల సంఘం నిబంధన ప్రకారం ఓటర్ల జాబితాలో తొలగింపులు సాధ్యపడవన్నారు. కేవలం చేర్పులకు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు చేయబోయే ఖర్చు విధివిధానాలపై అవగాహన ఉండాలన్నారు. సమావేశాలు ర్యాలీలకు సంబంధించి ఖర్చు పెట్టే వస్తువులు, సామాగ్రి, పరికరాలపై ధరలు నిర్ణయిస్తూ అందుకు సంబంధించిన కార్డు ప్రతులను పార్టీ ప్రతినిధులకు అవసరమైతే అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హేమంత్ కుమార్, ఎస్సై సాంబశివరావు వైసీపీ, టిడిపి, బిజెపి, సిపిఎం, సిపిఐ పార్టీకి చెందిన నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబునాయుడు తోనే సాధ్యం

### మా నాన్నను గెలిపించండి.. అభివృద్ధి చేస్తారు -మాజీ ఎమ్మెల్యే కందుల తనయుడు కందుల విఘ్నేష్ రెడ్డి





పొదిలి, మేజర్ న్యూస్ : ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి శుక్రవారం 6వ వార్డులో బీసీ సెల్ నాయకులు ముక్కర కిరణ్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని విధాల సర్వనాశనం చేశారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు వస్తేనే ప్రజలకు భవిష్యత్తు గ్యారెంటీ ఉంటుందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో తన తండ్రి కందులు నారాయణరెడ్డిని ప్రజలు ఆశీర్వదిస్తే మండలాన్ని అభివృద్ధి చేసి చూపిస్తారని చెప్పారు. మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఆరోపించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి వచ్చిన కందుల విఘ్నేష్ రెడ్డి కి ప్రజలు నీరాజనాలు పలికారు. మహిళలు తిలకం దిద్ది,హారతులు పట్టారు. నాయకులు పూలమాలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిడిపి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ , మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, మాజీ సర్పంచ్లు కాటూరి చినబాబు,స్వర్ణగీత, మాజీ శివాలయం చైర్మన్ సామంతపుడి నాగేశ్వరరావు ,జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్ బాష, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శీను, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, మాజీ ఎంపిటీసీలు సయ్యద్ ఇమామ్ సాహెబ్ , గాలి ముట్టి నరసింహారావు,రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష, జిల్లా లీగల్ సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్ , మహిళ నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి,మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, మైనార్టీ మహిళా నాయకులు షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నీసాబేగం,మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్ షబ్బీర్,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, షేక్ షాహిద్, వీరిశెట్టి సురేష్,మైనార్టీ నాయకులు ఖల్నాయక్,షేక్ మౌలాలి,పంచాయతీ జిలానీ,ముల్లా బుచ్చిబాబు,ముల్లా రబ్బానీ,షేక్ ఖాదర్ వలీ, దివ్వెల మురళి, రోల్ల శీను, ఏసి సెల్ నాయకులు రమేష్, ఠాగూర్, నాగేశ్వరరావు, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు ఎంపి, షేక్ కాలేషా , షేక్ మొహమ్మద్, మండల మైనారిటీ నాయకులు ముల్లా ఖాయుమ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక నాయకులతో సమీక్ష నిర్వహించిన హనిమిరెడ్డి

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : అద్దంకి వైసిపి ఇన్చార్జ్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి పాణ్యం హనీమిరెడ్డి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు స్థానిక



పుట్ట వారి పాలెం అడ్డరోడు లోని మండల వైసీపీ కార్యా లయంలో మండలంలోని గురిజేపల్లి కొప్పరం మక్కెన వారి పాలెం గ్రామాల వైసీపీ నాయకులు కార్యకర్తలు తో సమీక్ష సమావేశం నిర్వహిం చారు రానున్న కాలంలో పార్టీని బలోపేతం చేసేందుకు సంబంధించిన వివిధ కార్యక్రమాలను వారి కి దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వైసీపీ సీనియర్ నాయకులు ఓరుగంటి కోటిరెడ్డి నాగు బోతు రామాంజనేయులు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విప్పల ముసలారెడ్డి మండల వైసీపీ బాధ్యులు కైపు మహేష్ రెడ్డి ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి సీఐ మల్లికార్జునరావు

పొదిలి రూరల్ మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో అందరూ శాంతియుతంగా మెలగాలని ఎలా ఇటువంటి అవాంఛనీయ కార్యక్రమాలకు పాల్పడుద్దని సీఐ మల్లికార్జున రావు శుక్రవారం సూచిం చారు. నగర పంచాయతీ కాటూరి పాలెం సందర్శించి ప్రజలకు వివిధ సూచనలు చేస్తూ ఇరు పార్టీల వారితో మాట్లాడి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏమైనా సమస్యలు ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు ఆయన వెంట ఎస్ఐ జీ కోటయ్య ,హెడ్ కానిస్టేబుల్ ప్రవీణ్ సిబ్బంది పాల్గొన్నారు.



## సువిధ పోర్టల్ ద్వారా అనుమతి పొందాలి

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీల ప్రతినిధులు, నాయకులు నిబంధనలు పాటించాలని తహసిల్దార్ అద్దేటి శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులు సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహణ, మైకు అనుమతికి ఆన్ లైన్ ద్వారా సువిధ పోర్టల్‌లో 48 గంటలు ముందుగా దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలన్నారు. ఆఫ్ లైన్ ద్వారా సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారి కి దరఖాస్తు చేసుకొని అనుమతి పొందే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసిల్దార్ శ్రీనివాసరావు హెచ్చరించారు.

**పోలింగ్ కేంద్రాలు పరిశీలన....**

వివిధ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసిల్దార్ పరిశీలించారు. చీర్వానుప్పలపాడు, అమ్మనబ్రోలు, వినోదరాయుని పాలెం ,దాసరి వారి పాలెం, కనపర్తి గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను తహసిల్దార్ అద్దేటి శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, త్రాగునీరు, ర్యాంప్, మరుగుదొడ్లు, పోలింగ్ కేంద్ర భవన స్థితిగతులను పరిశీలించారు. ఆయన వెంట ఆర్ఐ ప్రమోద్, వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు



కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని పామూరు బస్ స్టాండ్ సెంటర్ సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ యజమాని సన్నారెడ్డి సురేష్ రెడ్డి తన తండ్రి గారైన సన్నారెడ్డి రామి రెడ పేరు మీద చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ వేసవి కాలంలో ప్రజల దాహార్తి ని తీర్చేందుకు నిరంతరం మంచి నీరు అందించే చలివేంద్రాన్ని సురేష్ రెడ్డి చిన్న కుమారుడు మోహన్ కిషోర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు, స్థానికులు హాజరయ్యారు.

## వేమూరులో వాహనాలు తనిఖీ



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: ఎన్నికల నిబంధనలు అమలులో భాగంగా వాహనాలు తనిఖీలను పోలీసులు ముమ్మరం చేశారు. శుక్రవారం వేమూరు ఎస్ ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో పలు వాహనాలను తనిఖీ చేసి, వాహందారులకు ఎన్నికల నిబంధనల గురించి ఎస్ఐ రాజశేఖర్ వివరించారు. వాహనదారులు తమ వాహనాల్లో మద్యం గాని,డబ్బు గాని తరలిస్తే ఎన్నికల నిబంధన మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు.పార్టీ జెండాలు పెట్టుకుని వెళ్లే వాహనాలు తప్పనిసరిగా పోలీసు అనుమతి తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా గ్రామాల్లో పోలీసు కవాతు నిర్వహించనున్నమన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 144 సెక్షన్ అమల్లో ఉందని,గ్రామ కూడళ్ళలో గుంపులుగా చేరటం గానీ, రాజకీయపరమైన చర్చలు గాని జరుపకూడదని సూచించారు. మండలంలోని గ్రామాల ప్రజలు ఎన్నికల నిబంధనలు పాటిస్తూ, పోలీసులకు సహకరించాలని ఎస్ ఐ సూచించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నగరం, మేజర్‌న్యూస్: నగరం 11కెవి ఫీడర్ మరమ్మ త్తుల నిమిత్తం రేపు అనగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నగరం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు అసి స్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎండి నాగుల్‌మీరా తెలి పారు.

## వాహన తనిఖీలో లక్ష రూపాయల నగదు సీజ్

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: ఎన్నికల కోడ్ వెలువడిన నేపథ్యంలో డబ్బు, మద్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ప్రత్యేక చెక్ పోస్టులతో నిఘాను ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ శ్రీరామ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని కనుమళ్ళ చెక్ పోస్టులు వద్ద ఎస్.ఎస్.టి, యఫ్.ఎస్.టి టీమ్ వారు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా నీలిశెట్టి శివ రామకృష్ణ వద్ద ఎటువంటి రసీదులు లేకుండా లక్ష రూపాయలను తీసుకోని వెళ్తుండగా ఆ నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ శ్రీరామ్ తెలిపారు. సరైన ఆధారాలు చూపిస్తే ఆ నగదును మళ్ళీ తిరిగి ఇస్తామని తెలిపారు. ఎవరైనా నగదు వెంట తీసుకోని వెళ్లేవారు 50 వేలుకి మించి తీసుకోని వెళ్ళారాదని ఆపై నగదు తీసుకుని వెళ్తే సరైన ఆధారాలు చూపించాలని ఎస్ఐ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్.ఎస్.టి టీం ఇన్చార్జ్ వేణు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి: డిఎస్పీ అశోక్ వర్ధన్



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరగాలని, అందుకు ప్రజలు సహకరించాలని దర్శి డిఎస్పి అశోక్ వర్ధన్ కోరారు. మండలంలోని శంకరాపురం గ్రామంలో సర్వ వత్రిక ఎన్నికలపై డి.ఎస్.పి అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ చుదువుకున్న యువత సి.విజిల్‌ను ఉపయోగించుకోవాలని కోరారు. ఏమైనా సమస్యలు ఉంటే ఆ యాప్ ద్వారా తెలియచేయాలనీ కోరారు. శంకరాపురం తీవ్ర సమస్యత్మక గ్రామం అని చిన్న చిన్న విషయాలు వద్ద గొడవలు పడి జైలు పాలు కావొద్దని కోరారు. ఈ గ్రామానికి ఎన్నికల సందర్భంగా సెంట్రల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు డి.ఎస్.పి తెలిపారు. ఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ గత 20సంవత్సరాల నుండి తీవ్ర సమస్యత్మక గ్రామంగా రికార్డులో నమోదు అయ్యిందని అన్నారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# మేమంతా ఉన్నాం .. పార్టీని గెలిపించుకుంటాం: మండల వైసీపీ కన్వీనర్ బత్తిన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: అధైర్య పడకండి మేమంతా ఉన్నాం మిమ్మల్ని జగనన్నని ఒంగోలు పార్లమెంటు సభ్యులు గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి కార్యాలయంలో జరుగుమల్లి మండలం చిలుకూరుపాడు గ్రామం యువనేతలు యువ నాయకుడు పాలడుగు జగదీష్ ఆధ్వర్యంలో ఒక కమిటీ యూత్‌ను మంత్రి పరిచయం చేశారు. చిలుకూరుపాడులో వైసీపీ పార్టీకి తిరుగు లేదని మేమంతా కలిసిమెలిసి పనిచేస్తాం. సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధిస్తాం అంటూ యువకులు ముందుకు రావడం జరిగిందని మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ తెలిపారు. అయితే ఎన్నికల సమయం సుమారు రెండు నెలలు ఉన్నప్పటికీ ఈ రెండు నెలల కాలంలోనే గ్రామాల్లో ప్రచారం పరిచయం కార్యక్రమాలు చేపట్టాలని ప్రధానంగా పల్లె పల్లెలో సురేష్ అన్న కార్యక్రమం తప్పనిసరిగా నిర్వహించాలని మంత్రి ఆదిమూలపు సురేష్ బాబు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. గ్రామాల్లో వైసిపి పార్టీకి కార్యకర్తలు, నాయకులు కలిసి మెలిసి పని చేస్తే గ్రామాల్లో వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవె య్యాలని ఈ సందర్భంగా ఆయన తెలి పారు.

# ప్రజాస్వామ్యం కాపాడటం అందరి బాధ్యత






కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్యాన్ని కాపాడటం అందరి బాధ్యత అని ఎంపీడీవో ఎంసీసీ కే.నర్సింహారావు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో యువకులకు ఓటు చైతన్యం కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో మహాలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీడీవో ఆధ్వర్యంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు స్వీప్ సూచనలతో జిల్లా నీటి యాజమాన్య సంస్థ సిబ్బంది ద్వారా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో మాట్లాడుతూ దేశ పౌరులుగా ఓటు హక్కు వినియోగించుకోవడం, ప్రజాస్వామ్యాన్ని కాపాడటం అందరి బాధ్యత అని, అందుకే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని నిర్లక్ష్యాన్ని వీడి మీ ఓటు వేసి బాధ్యతను నెరవేర్చాలని తెలియజేశారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని ఆయన కోరారు. అలాగే ఎలక్షన్ కమిషన్ ఇంకా ఓటరుగా నమోదు కావడానికి వయసు ఉండి ఇంకా నమోదు కాని వాళ్లకు అవకాశం కల్పించినందున, ఓటరుగా త్వరితగతిన నమోదు చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీఎం ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, యువ ఓటర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే జగనన్నకు శ్రీరామరక్ష



దొనకొండ, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే జగనన్నకు శ్రీరామరక్ష ఆ పథకాలే ఆయన్ని మళ్లీ గెలిపిస్తాయని దర్శి నియోజకవర్గ వైయస్సార్‌సీపి అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. ముందుగా దొనకొండలోని ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు అనంతరం మండలంలోని బాధాపురం ఎర్రబాలెం గ్రామాలలో శుక్రవారం మన ఊరికి మన శివన్న కార్యక్రమంలో భాగంగా జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. మరలా సంక్షేమ పథకాలు కొనసాగాలి అంటే వైయస్సార్‌సీపి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. నన్ను ఆదరించి ఆశీర్వదించండి. దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోరిగొర్ల ఉషా మురళి, దొనకొండ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కాపారమణారెడ్డి, మాజీ మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, తమ్మినేని సుబ్బారెడ్డి, ఐలూరి శ్రీనివాస్ రెడ్డి, పత్తికొండ వెంకటసుబ్బయ్య, గుంటు పోలయ్య, బత్తుల వెంకట సుబ్బయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 300 కుటుంబాలు వైసీపీలో చేరిక



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: నియోజవర్గం నుండి బిజెపి సింగా ప్రసాద్ ఆధ్వర్యంలో 200 మంది కుటుంబాలు యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల నుండి 100 టీడీపీ, జనసేన కుటుంబాలు, మొత్తం 300 కుటుంబాలు వైసిపిలోకి ఆహ్వానించారు. వైసీపీలో చేరిన ఆహ్వానించిన వారిని పార్టీ కండువా కప్పి శుక్రవారం యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలను చూసి పార్టీ చేరామని తెలిపారు. రేపు జరగబోయే ఎన్నికలలో తాటిపర్తి చంద్రశేఖర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని పార్టీలో చేరిన వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీలో చేరిన వారు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో, బైకు ఢీ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన కలవకూరి అబ్రహం సీతారాంపురం నుంచి కనిగిరికి బైక్‌పై వెళ్తుండగా కనిగిరి నుంచి అర్బన్ కాలనీ కి ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొనడతో యువకునికి కాలు విరగడం జరిగినది. వెంటనే ఆటోలో కనిగిరి ప్రైవేట్ వైద్యశా లకు తరలించి చికిత్స నిర్వహి స్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కేంద్ర బలగాలతో కవాతు



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని కందులాపురం సెంటర్, ఆర్టీసీ బస్టాండ్, చౌక్ సెంటర్ పరిసర ప్రాంతాలలో మార్కాపురం డీఎస్పీ బాలసుందరావు, ట్రైనీ డీఎస్పీ షబాజ్ అహమ్మద్, కంభం సీఐ రామకోటయ్య, ఎస్సై పులి రాజేష్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ బాలసుందరావు మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా శాంతియుతంగా ముగిసేం దుకు ప్రజలు పోలీసులకు సహకరిం చాలని అన్నారు. ప్రజలు ప్రతి ఒక్కరు నిర్భయంగా పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ఎన్నికల విధులకు ఆటంకం కలిగించిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ బాలసుందరావు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## కుమ్మరాంకట్ట వీధిలో న్యాయవాదుల విజ్ఞాన సదస్సు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా గిద్దలూరులోని కుమ్మరాంకట్ట వీధిలో మండల న్యాయ సేవాధికార సంస్థ, గిద్దలూరు వారు ప్యానల్ న్యాయవాదులచే న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ప్యానల్ న్యాయవాదులు అక్కడ ప్రజలకు నీరు వృధా చేయరాదని, భూగర్భ జలాలు ఎలా వృద్ధి చేసుకోవాలో తెలియజేశారు. నీరు వృద్ధి చేయకపోతే భావితరాలవారికి చాలా ఇబ్బంది జరుగునని తెలియజేశారు. ఇతర చట్టాల గురించి కూడా న్యాయవాదులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బి.ప్రకాష్, డి.సిద్దయ్య, ఎం.రంగారెడ్డి, ఎమ్.పిచ్చయ్య యాదవ్, యస్.కె.ఫాజిల్, రైడర్ బాబు, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు, కుమ్మరాం కట్ట ప్రజలు పాల్గొన్నారు.

# పట్టపగలు రెచ్చిపోయిన దోపిడి దొంగలు

**- ఐదురోజుల క్రితం ఇదే ఇంటిపై అర్థరాత్రి దొంగల దాడి - కత్తులతో వీరంగం- భయభ్రాంతులకు గురైన కుటుంబీకులు**





కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరులో పట్టపగలు దోపిడి దొంగలు మరోసారి రెచ్చిపోయారు. కందుకూరులోని కనిగిరి రోడ్డులో వారం క్రితం ఆర్యవైశ్య వ్యాపారి శివరామకృష్ణ ఇంట్లో దొంగలు బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే. శుక్రవారం మరోసారి అదే ఇంటిలోకి ప్రవేశించి దొపిడి దొంగలు మరళా బెదిరింపులు దోపిడికి యత్నించారు. ఇంటికి వెళ్లినదొంగలు ముఖాలకు మాస్కులు వేసుకొని ఐదురోజుల కిందట శివరామకృష్ణ ఇంటిని తీసుకొని వెళ్లిన సెల్ ఫోన్లు ఇంటిలో పడేసి 15 లక్షల రూపాయల డబ్బులను డిమాండ్ చేస్తూ కత్తితో బెదిరించారు. దీంతో బాధితులు కేకలువేయగా రోడ్డుపై వారుఇంటిపైకి వెళ్లి దొంగలను పట్టుకునేందుకు యత్నించగా కత్తితో దాడిచేస్తానండు బెదిరిస్తూ మోటార్‌సైకిల్‌పై పరారైనారు. పట్టపగలు



పట్టణంలో కత్తులతో వీరంగం సృష్టించడంపై పట్టణవాసులు ఆందోళన చెందుతున్నారు. ఒకే ఇంటిలో రెండు సార్లు దోపిడికి యత్నించిన పోలీసులు ఇప్పటివరకు వారి సమాచారం సేకరించకపోవడంతో పోలీసులు వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుంది. శివరామకృష్ణ ఇంటిలో దొంగల విషయం తెలుసుకున్న కందుకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావు అక్కడికి చేరుకున్నారు. జరిగిన విషయాన్ని శివరామకృష్ణను అడిగి తెలుసుకున్నారు. శివరామకృష్ణకు ఆయన కుమాడికి నాగేశ్వరరావు ధైర్యం చెప్పారు. మీ కుటుంబానికి నేను అండగా ఉంటానంటూ ధైర్యం చెప్పారు. రెండురోజుల్లో ఇందుకు కారకులైన వారిని పోలీసులు పట్టుకోకుంటే డిజిపి దృష్టికి తీసుకొనివెళుతానని అన్నారు. అనంతరం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూధన్ యాదవ్‌కుటుబాన్ని పరామర్శించారు.

## శివరామకృష్ణ కుటుంబానికి మద్దతుగా ఆర్యవైశ్య సంఘం

కందుకూరు,మేజర్‌న్యూస్: దొంగలు బీభత్సం సృష్టించి భయభ్రాంతులను చేసిన కలమర్లపూడి శివరామకృష్ణ కుటుంబానికి కందుకూరు మండల ఆర్యవైశ్య సంఘం అండగా నిలిచింది. కందుకూరు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వందలాదిమంది ఆర్యవైశ్యులు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద నుంచి పట్టణంలోని డీఎస్పీ ఆఫీస్ వద్దకు చేరుకుని కందుకూరు డిఎస్పి ఏ శ్రీనివాస్ ను కలసి కనుమలపూడి శివరామకృష్ణ ఇంట్లో దొంగతనం చేసి, బీభత్సం సృష్టించి, మరలా శుక్రవారం ఉదయం 9 గంటలకు శివరామకృష్ణ ఇంటికి వచ్చి కత్తి చూపించి



భయభ్రాంతులను చేసి 15 లక్షల ఇమ్మని లేకుంటే చంపుతామని బెదిరించి మోటార్ సైకిల్ పై పరారైన దొంగలను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని డీఎస్పీకి వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలోఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బిశెట్టి శివ, ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి శ్రీకాంత్, డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు, ప్రధాన కార్యదర్శి కోట వెంకట నరసింహం, వాసవి సేవాదాల అధ్యక్షులు, వాసవి సేవాదళ్ అధ్యక్షులు చీదేళ్ల వేణుగోపాలరావు,ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, వైస్ ప్రెసిడెంట్ బొగ్గవరపు నరసింహ, మురారి శెట్టి శ్రీను, మాజీ ఏఎంసీ చైర్మన్ మురారి శెట్టి వెంకట సుబ్బారావు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రెసిడెంట్ కొత్త వెంకటేశ్వర్లు, సోమేశ్వరాలయ చైర్మన్ మోదడుగు నరసింహం, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ రవ్వా శ్రీనివాసులు, ఇస్కాల మధు, చీదెండ్ల సోమశేఖర్,మురారిశెట్టి సుధీర్,చేగు శేషారావు, గుర్రం అల్లూరయ్య పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో ముగిసిన కామర్స్ శిక్షణా తరగతులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక డియస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఐదు రోజుల శిక్షణ తరగతులు ముగిశాయి. ఈ సందర్భంగా ప్రకాశం, నెల్లూరు జిల్లాకు సంబంధించిన 41 కామర్స్ అధ్యాపకులు శిక్షణ



హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కళ్యాణి మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ తరగతులు వల్ల విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచుకోవచ్చని, ఉద్యోగ అవకాశాలు ఎక్కువ ఉంటాయని అధ్యాపకులకు తెలియజేశారు. నోడల్ రిసోర్సెస్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.మంజుల భారతి మాట్లాడుతూ అధ్యాపకులు అందరూ శిక్షణ తరగతులకు సహకరించిన అధ్యాపకులు అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసిన అధ్యాపకులు అందరికి సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బిట్రగుంట శ్రీనివాసరావు, జె.ఎన్.సురేష్ కుమార్, సాంకేతిక సహాయ సహకారాలు వాళ్లకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## మిరప పంట ఆర్మచురతో అధిక దిగుబడి

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: జీవాగ్రో ఆర్మచుర తెగుళ్ల ముందు వాడి అధిక దిగుబడులను సాధించిన మిరప పంటలను పలు కంపెనీల ప్రతినిధులు పరిశీలించారు. ప్రముఖ పురుగుమందుల కంపెనీ జీవాగ్రో లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆర్మచుర అనే తెగులు మందులు వాడిన కండ్లగుంట పరిధిలోని పలువురి రైతుల మిరప పంటలను జీవాగ్రో, ఐటీసీ కంపెనీ ప్రతినిధులు శుక్రవారం క్షేత్రస్థాయి ప్రదర్శన చేశారు. రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జీవాగ్రో సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో మిరప పంటకు సోకుతున్న తెగుళ్లను తట్టుకుని అధిక దిగుబడులు సాధించేందుకు జీవాగ్రో ఆర్మచుర ఎంతో ఉపయుక్తంగా ఉందన్నారు.



ఎకరానికి 240 మిల్లీలీటర్లు పూత దశలో, కాయ దశలో రెండు దఫాలుగా పిచికారి చేయడం ద్వారా మొక్క ఎదుగుదల, అధిక కొమ్మలు, మంచి పూత, దృఢమైన తొడిమలు, బరువైన నాణ్యమైన మంచి ఎరుపు రంగు కలిగిన కాయల దిగుబడి అందించడం జరుగుతుందన్నారు. పంటలో వచ్చే తాలు కాయలను సైతం గణనీయంగా తగ్గించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐటిసి ప్రతినిధులు కిషోర్ నాయుడు, విష్ణువర్ధన్, జీవాగ్రో జోనల్ మేనేజర్ మురళీమోహన్, రీజినల్ మేనేజర్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొండాయపాలెంలో వైద్య శిబిరం



పొదిలి,మేజర్‌న్యూస్ : మండలంలోని కొండాయపాలెంలో జ్వరాలు ప్రభలాయి. దీంతో వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. రక్తపూతలు సేకరించారు. 42 రక్తనమూనాలు సేకరించారు. బిపీ, షుగర్ పరీక్షలు జరిపారు. కార్యక్రమంలో డాక్టర్ సుధీర్‌కుమార్, ఎల్‌టి కొండలు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి హయాంలోనే ముస్లింలకు మేలు

పొదిలి,మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీని ఎన్టీ రామారావు స్థాపించింది బలహీన, బడుగు, మైనారిటీ వర్గాల సంక్షేమం కోసమేనని మైనారిటీ సెల్ జిల్లా మాజీ జాయింట్ సెక్రటరీ ముల్లా మహ్మద్ గౌస్ అన్నారు. టిడిపి పాలనలోనే ముస్లింలకు మేలు జరిగిందని తెలిపారు. 1985లో మైనారిటీ కార్పోరేషన్ ద్వారా పేదవారికి రుణాలు, షాదితోఫా, రంజాన్ తోఫా, ఇంజనీరింగ్ కాలేజీల్లో ఉచిత ప్రవేశాలు పథకాలు అమలు జరిగాయన్నారు. గోద్రా అల్లర్లకు చలించిపోయిన చంద్రబాబు నాయుడు, బాధ్యులైన వారికి కఠినంగా



శిక్షించాలని మొదటగా డిమాండ్ చేసింది చంద్రబాబే అన్నారు. పదవి నుంచి తప్పుకోవాలని బాధ్యులైన వారిని డిమాండ్ చేశారన్నారు. భవిష్యత్‌లో కూడా ముస్లింలకు అండగా నిలిచేది తెలుగుదేశం పార్టీయేనన్నారు.

## చీమకుర్తిలో పోలీసు కవాతు



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ఎవరైనా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని చీమకుర్తి సి.ఐ.ఓ.దుర్గా ప్రసాదు పేర్కొన్నారు. శుక్రవారం చీమకుర్తి పట్టణంలో సి.ఐ.దుర్గాప్రసాదు, ఎస్.ఐ. క్రిష్ణయ్య ఆధ్వర్యంలో 100 మంది కేంద్ర పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ.దుర్గా ప్రసాదు మాట్లాడుతూ త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఓటర్లు వారి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవచ్చనే ధైర్యాన్ని నింపడం కోసం ఈ కవాతు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాలతో పాటు స్థానిక పోలీసు సిబ్బంది కవాతులో పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన 'పాలడుగు'

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలో గర్భిణీ మహిళకు ప్రసవం కోసం అత్యవసరంగా ఓ పాజిటివ్ బ్లడ్ అవసరమని డాక్టర్లు తెలియజేయటంతో, ఈ విషయాన్ని తెలుసుకున్న బాపట్ల జిల్లా యువజన విభాగం అధ్యక్షులు మరియు సంతనూతలపాడు వైఎస్సార్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మేరుగ నాగార్జున తనయుడు డాక్టరు మేరుగ చందన్ నాగ్ అత్యవసరంగా మహిళకు సహాయం చేయాలన్న దృఢ సంకల్పంతో ఎస్.ఎన్.పాడు నియోజకవర్గ సోషల్ మీడియా కో-కన్వీనర్ పాలడుగు సుబ్బారావుకు ఫోన్ చేసి గర్భిణీ మహిళకు



రక్తదానం చేయాలని తెలపటంతో, వెంటనే వెళ్లి రెడ్ క్రాస్ సంస్థ ద్వారా పాలడుగు సుబ్బారావు రక్తదానం చేయటం జరిగింది. పాలడుగు సుబ్బారావు రక్తదానం చేయటం పట్ల డాక్టరు మేరుగ చందన్ నాగ్, నీలం నాగేంద్ర, వేమా శ్రీనివాసరావు, కనకయ్య తదితరులు అభినందనలు తెలిపారు.